# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 26, మే, 2023 16 పేజీలు




## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి



16లో.. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

# రోడ్డెక్కిన అన్నదాత

16 లో..



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులు

తూకంలో భారీ మోసాలు

లారీల కొరత..

మిల్లర్ల ఆగడాలు

నలిగిపోతున్న రైతులు

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త :**
మనం ఏ రంగంలో ఏ స్థాయిలో ఉన్నా ప్రధానంగా రైతు లేనిది సమాజం లేదని అనేక సందర్భాలల్లో ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్పుకుంటారు. అలాంటి అన్నంపెట్టే రైతే ఇప్పుడు రోడ్డెక్కి తమ గొడును వెళ్లబుచ్చుకుంటున్నారు. రోజుల తరబడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకోచ్చి విక్రయాలు జరుపాలంటే అధికారులు తాలు, తేమ ఇతర కారణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చూపుతున్నారు. మరోపక్క లారీల కోరత సాకుతో ధాన్యాన్ని తరలించడంలో జాప్యం జరుగుతుంది.అంతేగాకుండా మిల్లర్ల యజమానులు బస్తాకు 1 నుండి 3కిలోల వరకు తరుగు తీస్తేనే లారీలో ఉన్న బస్తాలను దింపుతామని తెగేసి చెప్పడంతో రైతు దిక్కులేని పరిస్థితుల్లో మిల్లర్ల యాజమాన్యం చెప్పిన విధంగానే చేయడంతో పూర్తిగా రైతు నష్టపోతున్నాడు.

## జీసీసీ పెట్రోల్ బంక్‌ల నిధులు
# గోల్‌మాల్



2 లో..

అధికారులకు బంక్‌ల ప్రారంభోత్సవంలో ఉన్న శ్రద్ధ నిర్వహణలో లేదని విమర్శలు

చేతివాటం చూపిన సిబ్బంది

9 నెలలైనా నిధుల రికవరీలో అధికారుల నిర్లక్ష్యం

ఉన్నతాధికారుల ప్రమేయం ఉందంటూ ఆరోపణలు

**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:** జీసీసీ పెట్రోల్ బంక్‌లో నిధుల గోల్ మాల్ వ్యవహారం చర్చానీయాశంగా మారింది. కన్నాయిగూడెం మండలంలోని ముప్పపల్లి గ్రామంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో నిధుల గోల్ మాల్ వ్యవహారం చర్చానీయాంశంగా మారింది. పెట్రోల్ బంక్‌లో పనిచేసే ఇంచార్జి సేల్స్ మెన్, సిబ్బంది, చేతివాటం ప్రదర్శించి పెద్దమొత్తంలో సుమారు రూ. 11. 50 లక్షల నిధులు గోల్ మాల్ అయ్యాయని, ఈ వ్యవహారం జరిగి సుమారు 9 నెలలు గడస్తున్నా నిధులు రికవరీ చేయడంలో అధికారుల అలసత్వం ప్రదర్శించడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.

## 1200 మంది చేనేత కార్మికులకు 5 లక్షల బీమా బాండ్లు అందజేత



16లో..

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ 22వ డివిజన్ చెందిన పలు కుటుంబాలను గురువారం పరామర్శించి వారికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించిన తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

16లో..



## బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం

### రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి

**మామునూర్ ప్రభాతవార్త మే 25:**
సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉర్సు గుట్ట ఆర్ఎస్ భవన్ కార్యాలయంలో మాలోతు సాగర్ ఆధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది.

## నగరంలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



9లో..



# జీసీసీ పెట్రోల్ బంక్‌ల నిధులు గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల ప్రమేయం ఉందనే ఆరోపణలు వెలువెత్తున్నాయి. అధికారులకు నూతన పెట్రోల్ బంక్‌ల ప్రారంభోత్సవంపై ఉన్న శ్రద్ధ నిర్వహణపై లేదనే విమర్శలు వెల్లువెతున్నాయి. దీనంతటికీ జీసీసీలో సిబ్బంది కొరత కూడా కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. రెండు సొసైటీలకు, ఐదు మండలాలకు ఒక్కరే మేనేజర్ ఇంచార్జిగా కొనసాగుతూ స్థానికంగా ఉండకపోవడంతో విధులు సక్రమంగా నిర్వహించక బంకుల నిర్వహణలో శ్రద్ధ చూపలేక పోయారనే విమర్శలు ఉన్నాయి. ములుగు జిల్లాలో జీసీసీ ఆధ్వర్యంలో ఏడు పెట్రోల్ బంక్‌లు నిర్వహిస్తున్నారు. ములుగులోని బండారుపల్లి, ఇంచర్ల, తాడ్వాయి మండలంలోని కామారం, అన్నారం (కాటాపూర్), మంగపేట మండలంలోని రాజుపేట, కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి, నూగూరు వెంకటాపూర్ మండలంలోని వీరభద్రారంలలో జీసీసీ బంక్‌లు నిర్వహిస్తున్నారు. అందులో బండారుపల్లి, వీరభద్రారం పెట్రోల్ బంక్‌లు జీసీసీకి మంచి లాభాలనిస్తున్నాయి. మిగతా బంక్‌లు నామమాత్రంగానే నిర్వహణ కొనసాగుతుంది. గిరిజన సహకార సంస్థ ఏటూర్‌నాగారం గిరిజనులు 6 సొసైటీలు ఉన్నాయి. అందులో ఏటూర్‌నాగారం, నర్సంపేట, ములుగు, మహదేవ్‌పూర్, వెంకటాపూర్, మనానూర్ (శ్రీశైలం), సొసైటీలు ఉండగా, డివిజన్ అధికారి పరిధి ఎక్కువగా ఉండటంతో అధికారులు పర్యవేక్షించలేకపోతున్నారనే అనే విమర్శలున్నాయి. జీసీసీలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న లచ్చబాబు ముప్పనపల్లి బంక్ ఇంచార్జిగా ఉన్నసమయంలో నిధుల గోల్ మాల్ జరిగాయని అతడిని అధికారులు సస్పెండ్ చేశారని, తనకు ఏమీ తెలీదని డెలవరీ బాయ్స్ మాత్రమే డబ్బులు వాడుకున్నారని, నా వేతనం కూడా నిలిపివేశారని, తనకు న్యాయం చేయాలంటూ పురుగుమందు డబ్బాతో ఏటూర్‌నాగారం జీజీసీ ఆఫీస్ ముందు భార్యా, భర్తలు ఆత్మహత్యే శరణ్యమంటున్న వీడియో ఇటీవలే సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్య దోరణితో నిధులు గోల్ మాల్ అయ్యాయని, దీంతో అ ధికారుల చేతివాటమే ఈ సంఘటన జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి నిధుల రికవరీ చేయాలని మరియు నూతన పెట్రోల్ బంక్‌ల నిర్వహణపై దృష్టి సారించాలని, సిబ్బంది ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# మోటర్ సైకిళ్ల దొంగలు అరెస్టు

**-రూ.4.50లక్షల విలువగల 7 మోటర్ సైకిళ్లు స్వాధీనం**

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 25:**

మణుగూరు పరిసర ప్రాంతాల్లో మోటర్ సైకిళ్ల చోరి చేసిన ముగ్గురు నిందితులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4.50లక్షల విలువగల 7 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు డీఎస్పీ ఎస్వీ. రాఘవేంద్రరావు తెలిపారు. ఆయన గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మణుగూరు మండలం అశోక్‌నగర్‌కు చెందిన ఎస్కే అక్బర్, తెడ్డు మహేష్‌లతో పాటు మరో మైనర్ బాలుడు ముగ్గురు కలిసి పల్సర్‌బైక్‌పై అశ్వాపురం వెళ్తుండగా గురువారం స్థానిక హనుమాన్ టెంపుల్ వద్ద మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎస్సై బట్టా పురుషోత్తంలు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీరు వెళ్తున్న బైక్ ఆపి వాహనానికి సంబందించిన పత్రాలు, లైసెన్స్ అడగా సమాధానం చెప్పకుండా పారిపోవడానికి ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మణుగూరులోని పీవీ కాలనీ, నవిుతినగారం, రాజీవ్‌గాంధీనగర్, అశోక్‌నగర్, చేపలమార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో మోటర్ సైకిళ్ల చోరీలకు పాల్పడినట్లు, అందులో ఒక బైక్‌ను భద్రాచలంలో అమ్మి అట్టిడబ్బులతో జలసాలు చేసుకోనుటకు వెళ్తున్నట్లు అంగీకరించగా వారి వద్ద నుంచి 7 మోటర్ సైకిళ్ల స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో సీఐ ముత్యం రమేష్, ఎస్సై బట్టా పురుషోత్తం, పోలీస్ సిబ్బంది కె. వెంకటేశ్వర్లు, రామకృష్ణలు పాల్గొన్నారు.



# నిషేధిత గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

భద్రాచలం స్టేషన్ పరిధిలో గురువారం రూట్ వాచ్, వాహనాల తనిఖీలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారంపై చింతూరు నుండి గంజాయి రవాణా(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం) భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు, గోదావరి వంతెన భద్రాచలం సమీపంలోని అంబేద్కర్ సెంటర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. భద్రాచలం ఎక్సైజ్ చెక్‌పోస్ట్‌తో డ్రై గంజాయి 4.5 కిలోలతో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. పల్సర్ బైక్, రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# విత్తనాల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు





**-తనిఖీలు నిర్వహించిన సీ.ఐ నాగరాజురెడ్డి, ఏవో అనిల్‌కుమార్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణ విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, పట్టణ సీఐ నాగరాజులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా రామ్‌సాయి అగ్రోస్, రోహిణి ఆగ్రో కెమికల్స్ దుకాణాలను తనిఖీ చేసిఇన్వాయిస్ స్టాక్స్ రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మిర్చి, పత్తి రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి, విధిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆమోదిత లైసెన్సు డీలర్‌ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నకిలీ విత్తనాలను అరికట్టడానికి అగ్రికల్చర్, పోలీసు సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసి, ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, ఇందులో భాగంగానే విత్తన షాపులను, గోడౌన్‌లను తనిఖీ చేశారు. ఈ వానాకాలం సీజన్ ముగిసేంతవరకు విత్తన దుకాణాలపై తనిఖీలు యద్దేశ్చగా ఉంటాయి. దీనికి గాను మండల జిల్లా స్థాయిలలో పలు టీమ్‌లను రంగంలోకి దింపారు.

# క్రీడలు స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలి

## ఆటల పోటీలతో మానసిక ఉల్లాసం కలిగిస్తుంది

## వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబూలాల్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 2**

క్రీడలు స్నేహ పూర్వక వాతావరణంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తున్నాయని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబూలాల్ అన్నారు. గురువారం ఈ నెల 27 నుండి 30 వరకు నిర్వహించే వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్ట్ క్రీడాలకు సంబంధించి క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం క్రీడా నిర్యాహకులు మట్ట ప్రసాద్, పూర్ణ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబూలాల్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసం కోసం నిర్వహించడం సంతోషం అన్నారు. యూనియన్ లకు అతీతంగా నిర్వహించు కోవడం కలిసి కట్టుగా ఉండడం ప్రతి సంఘాలకు అవసరం ఆన్నారు. క్రీడలు మనతో పాటు మన పిల్లకు అలవాటు చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిష్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యు(143) టియుడబ్ల్యుజె (ఐజెయు) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజనాల శ్రీహరిని పరామర్శించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి మాతృమూర్తి రాజనాల సత్యకళావతి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా రాజనాల శ్రీహరి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ డిప్యూటి మేయర్ ఎంబాడి రవీందర్, రాష్ట్ర నాయకులు తోట హరీష్, ఆడెపు రవీందర్, వేలిది ప్రభాకర్, కొత్తపెల్లి శ్రీనివాస్, వడ్డనాల నరేందర్, రిటైర్డ్ డీఎస్పీ నజర్‌అలీ, నాగేందర్, జన్ను రవి, నాగేందర్‌లతో పాటు పలు వ్యాపారవేత్తలు తదితరులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

# కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన తూర్పు ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన మాతృమూర్తి పెద్దపెల్లిలో జరిగిన ప్రథమ వర్ధంతి కార్యక్రమం రోజున తన సోదరి అకస్మాత్తుగా మృతిచెందడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ నివాసానికి స్వయంగా వెళ్లి కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు.



# పసికందుకు విషం ఇచ్చి.. తల్లి పురుగుల మందు తాగి

- చికిత్స పొందుతు తల్లి మృతి
- విషమంగా పసికందు ఆరోగ్యం

**చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త**

ముక్కు పచ్చలారని పసికందుకు జన్మనిచ్చిన తల్లి కుటుంబ కలహాలతో చివరికి ఆ పసికందుకే విషం ఇచ్చి తాను పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన మండలంలోని అమృతండా గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కోబల్‌తండా గ్రామ శివారు మూడుగుడిసెలతండాకు చెందిన కవితను మండలంలోని అమృతండా గ్రామానికి చెందిన బానోతు బాలాజీకి ఇచ్చి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిపించాడన్నారు. వ్యవసాయ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ దంపతులకు తరుచు కుటుంబ కలహాలు వచ్చేవన్నారు. పలుమార్లు భర్త కట్టుకున్న భార్యను వేదింపులకు గురి చేసేవాడన్నారు. ప్రస్తుతం వీరికి ఒక నెలన్నర వయసున్న బాబు ఉన్నాడన్నారు. కాగా భర్త పెట్టే హింసలు భరించలేక కొద్ది రోజుల నుండి కవిత తీవ్ర ఇబ్బందులు పడిందన్నారు. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం ఇక తనువు చాలించాలని నిర్ణయించుకుందన్నారు. జన్మనిచ్చిన చిన్నారి పసికందుకు విషం ఇచ్చి తాను పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిందన్నారు. వీరిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి కవిత మృతిచెందిందన్నారు. అలాగే ముక్కు పచ్చలారని పసికందు మృత్యువుతో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. కాగా ఈ ఘటన తండాలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. కాగా మృతురాలి తండ్రి గుగులోతు చందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

# మృత్యు ఒడిలోకి ఒకేకుటుంబానికి చెందిన ముగ్గురు

- పనిమనిషి కొడుకు పెళ్లికి వెళ్లివస్తూ..
- మీదికొండ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో తల్లి తండ్రితోపాటు కుమార్తె మృతి





**స్టేషన్‌ఘన్‌పూర్, మే25 ప్రభాతవార్త :** తమ ఇంట్లో పనిచేసే పనిమనిషి కొడుకు వివాహానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యు ఒడిలోకి చేరిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం మీదికొండ క్రాస్ వద్ద బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సీఐ రాఘవేందర్ కథనం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన దేవరపల్లి జీవన్ బాబు (51) కువైట్ దేశంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. సెలవుల నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చాడు. బుధవారం వారి ఇంటిలో పనిచేసే పనిమనిషి కొడుకు వివాహానికి రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి భార్య వసుంధర (44) కుమార్తె నెహారామ్(23)తో కలిసి కియాకారులో వెళ్లారు. వివాహం అనంతరం తిరుగు ప్రయాణంలో జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం మీదికొండ క్రాస్ వద్దకు రాగానే టీతాగుదామని కారును దాబావైపు యూటర్న్ తీసుకుని దాబాలో టీ తాగి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లేందుకు మీదికొండ క్రాస్‌రోడ్డు వద్ద కారును కుడివైపు తిప్పుతున్న క్రమంలో హైదరాబాద్ నుంచి హన్మకొండ వైపు వెళ్లుతున్న ఆర్టీసీ రాజధాని ఎక్స్‌ప్రెస్ కారును ఢీకొట్టింది. ఈప్రమాదంలో జీవన్‌బాబు భార్య వసుంధర ప్రమాద స్థలం వద్ద మృతిచెందగా, సమాచారం అందిన వెంటనే సీఐ రాఘవేందర్, ఎస్ఐ శ్రావణ్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జీవన్‌బాబు, అతనికుమార్తె నేహారామ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం 108ద్వారా వరంగల్ ఎంజీ ఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీఎంకు తరలిస్తున్న క్రమంలో కుమార్తె నేహారామ్ మార్గమధ్యంలో మృతి చెందగా, ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి జీవన్‌బాబు మృతి చెందాడని పోలీసులు తెలిపారు. గురువారం జీవన్‌బాబు కుమారుడు మోహన్‌రాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**రాయపర్తి, మే 25, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కోరం సోమిరెడ్డి(43) గత ఆరు నెలల నుండి మధ్యానికి అలవాటు పడి సరిగా పనిచేయకుండా తిరుగుతుండగా భార్య స్వప్న ప్రశ్నించేది. అప్పుడప్పుడు వారి మధ్యల గొడవలు కూడా అయ్యేవన్నారు. సోమవారం రోజు సాయంత్రం మధ్యం తాగి ఇంటికి రాగా భార్య మందలించగా మధ్యం మత్తులో బయటికి వెళ్లి సాయంత్రం పురుగుల మందు తాగి వున్నాడని గ్రామస్తుల సమాచారం అందించగా సోమిరెడ్డిని హుటాహుటిన ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గురువారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బండారి రాజు తెలిపారు

## పిడుగుపడి ఆవు మృతి

**జఫర్‌గడ్, మే25 ప్రభాతవార్త :**



మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన రైతు మహ్మద్ షర్ఫొద్దీన్‌కు చెందిన ఆవు గురువారం ఉదయం ఉరుము మెరుపులతో కురిసిన వానకు పిడుగుపడి మృతిచెందినట్లు గ్రామస్తులు, బాధితుడు తెలిపారు. తమ్మడపల్లికి చెందిన షర్ఫొద్దీన్ ఆవు వ్యవసాయ పొలం వద్ద మేతమేస్తుండగా పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు, ఆవు విలువ రూ.50వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# లింగగిరిలో అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి

**చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త**



ఓ వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో గురువారం ఉదయం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన వీరయ్య కూతురు సునీత(35) మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కొల్లూరి అలియాస్ బాల్నె కుమార్‌కు 15 సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం జరిపించారన్నారు. ప్రస్తుతం వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా కొద్ది రోజులు వీరి కాపురం సజావుగా సాగేదన్నారు. అప్పుడప్పుడు కుటుంబ కలహాలు వచ్చేవన్నారు. కాగా బుదవారం రాత్రి భార్య భర్తల మధ్య మరోసారి గొడవ జరిగిందన్నారు. ఇదే క్రమంలో తెల్లవారిన సునిత లేవక జీవోత్సవంలా పడి ఉందన్నారు. వెంటనే స్థానికులు గమణించి నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతిచెందినట్లు వారు పేర్కొన్నారు. కాగా విషయం తెలుసుకున్న సునిత పుట్టింటి బంధువులు తరలి వచ్చి కన్నీరు మున్నీరుగా విలపించారు.

**మృతిపై అనుమానాలు ఉన్నట్లు ఫిర్యాదు..**

కాగా ఎలాంటి భలమైన గాయాలు కానీ ఇతర ఆనవాళ్లు బయటికి కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. తన కూతురు మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు తండ్రి వీరయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాత్రి జరిగిన గొడవలో భర్త బలంగా కొట్టడం మూలంగానే చనిపోయి ఉంటుందని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. కాగా విషయం తెలుసుకున్న సీఐ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం తరలించారు.

# నేరాలు-దారుణాలు



## ప్రమాదవశాత్తు చెరువులో పడి డాక్టర్ మృతి

**దుగ్గొండి, మే 25, ప్రభాతవార్త**

వేసవి కాలంలో బందువుల ఇంటికి వచ్చి గ్రామంలోని చెరువులో ప్రమాదవశాత్తు పడి ఈఎస్ఐ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ కరదపల్లి విజయ్‌కుమార్ (42) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. గురువారం మృతుని బందువులు దుగ్గొండి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన కరదపల్లి విజయ్‌కుమార్ తన వృత్తిరీత్య మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్నారన్నారు. వేసవిలో తన బందువులైన లక్ష్మీపురం గ్రామానికి రాగా తన ఇద్దరు పిల్లలు విద్యశ్రీ హిమజతో కలిసి స్థానికంగా ఉన్న చెరువు దగ్గరికి వెళ్లగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందారన్నారు. సమీపంలోని వారు వచ్చి విజయ్‌కుమార్‌ను బయటికి తీసి చూసే సరికి శ్వాస ఆడకపోవడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తీవ్రతరం కావడంతో నర్సంపేట ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతిచెందారన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారన్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## బాదితున్ని పరామర్శించిన గటిక అజయ్‌కుమార్



**నెక్కొండ, మే 25, ప్రభాతవార్త**

మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన అనంతగిరి సతీష్ గత నెల రోజుల నుండి కొనుగోలు కేంద్రం వద్ద కాంటాల కోసం ఎదురుచూస్తూ గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతాన వచ్చిన అకాల వర్షానికి పిడుగుపాటుకు గురైనారు. ఇట్టి విషయాన్ని తెలుసుకొన్న నెక్కొండ మండల మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, మాజీ ఎంపిటిసి అంబాల రాంగోపాల్‌గౌడ్, దీక్షకుంట్ల మాజీ సర్పంచ్ పులి ప్రసాద్‌గౌడ్, అప్పలరావుపేట సర్పంచ్ వడ్డె సురేష్, కక్కెర్ల నాగయ్య, రాపాక సందీప్, కక్కర్ల అనిల్‌కుమార్ తదితరులు పరామర్శించారు.

## సూరిపల్లి గ్రామంలో పల్లె దవాఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నెక్కొండ, మే 25, ప్రభాతవార్త**

మండలంలోని సూరిపల్లి గ్రామంలో పల్లె దవాఖానను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె దవాఖానాల ద్వారా గ్రామీణ నిరుపేదలకు 24గంటల వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకొని రావడం కోసం నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 49 పల్లె దవాఖానాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు సంగని, సూరయ్య, ఎంపిటిసి సర్పంచ్ డిప్యూటి డీఎంహెచ్‌వో వైద్య సిబ్బంది ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకటనలకే పరిమితమైన రాష్ట్ర ప్రభుత్వం

**-ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు ట్రిఫ్ షీట్‌ను అందజేయాలి**

**-కాంగ్రెస్ పాలనలోనే రైతులకు సకల సౌకర్యాలు**

**-ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**కాటారం, మే 25, ప్రభాతవార్త**

ప్రకటనలకే పరిమితమైన రాష్ట్ర ప్రభుత్వం అని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం కాటారం మండలంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సందర్శించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..రైస్ మిల్లర్ల దయ దక్షిణ్యాలపైన రైతులు ఆధారపడే విధంగా ఉండొద్దన్నారు. ధాన్యం తూకం వేసిన వెంటనే ట్రిఫ్ షీట్‌ను రైతులకు అందజేయాలన్నారు. తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. తరుగు పేరుతో ధాన్యం ఎక్కువ తూకం, తాలు తప్ప పేరిట అదనంగా తూకం వేస్తే ఊరుకునేది లేదన్నారు. టార్పలిన్‌లు రైతులకు అందేబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తిస్థాయిలో కొనాలని చెప్పిన ప్రభుత్వం ప్రకటనలే పరిమితమై పోయిందని శ్రీధర్‌బాబు విమర్శించారు. నెలరోజులు గడిచిన కూడా కాంటాలు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే కాంటాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి తాలు పేరుతో ప్రతి బ్యాగుకి రెండు కిలోల చొప్పున వడ్లను కట్ చేయడం వల్ల రైతులు తీవ్రంగా దోపిడీకి గురవుతున్నారన్నారు. రవాణా సౌకర్యం లేక, వర్షం వస్తే టార్పలిన్‌లు లేవని అన్నారు. వారితో పాటు డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కారెంగల తిరుపతి గౌడ్, మంత్రి విజయ-రాజు, చీమల వెంకటస్వామి, కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, తిరుపతి యాదవ్, మేడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం, మే 25, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాలలో ఖమ్మం కృష్ణవేణి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయ డంకా మ్రోగించారని కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలిపారు. కె. చందన 948, ఇ. శ్రీకాంత్ 1126, డి. విజయ్‌కుమార్, 2351, టి. నేహశ్రి 2386, జి. చైతన్య 2540, సిహెచ్. రోహిత 2895, ఎ. సతీష్ 3043, పి. నిఖిలశ్రీ 5078, బి. వాసు 5229, పి. శ్వేతారెడ్డి 5479, సేక్. సాహినన 5483, ఐ రిషిత 6490, డి. నిఖిత 6776, ఆర్. బృంధావని 6831, బి. రాకేష్ 6846, బి. జయశ్రీ 7103, ఎస్. వెంకట సాయితేజ 7534, కె. స్వాతి 7783, వి. తేజ 8135,టి. శ్రేష్ట 8194, డి. అఖిల 8754, మరి కొందరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని వారు తెలిపారు. ఈ సందర్భ ంగా కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవ రపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వ రరావు, ప్రిన్సిపల్ గుర్రం రాంచంద్రయ్య, అకాడమిక్ డీన్ శేఖర్ బాబు, అకాడమిక్ ఇంచార్జి వంశీకృష్ణ,ఏఓ నిరంజన్ కుమార్‌లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## మజ్జిగ పంపిణీ

**సారపాక, ప్రభాతవార్త:**

గురువారం రోహిణికార్తె ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సాకేతపురి నాలుగు రోడ్ల కూడలి, బస్టాండ్ సెంటర్ వద్ద సుదూర ప్రాంతము నుండి వచ్చి, పోయే ప్రయాణికులకు, బాటసారులకు ఉచితంగా 300 లీటర్ల చల్లటి మజ్జిగ వితరణ చేశారు. ఈ సేవా కార్యక్రమం పుర ప్రజలు, సహాయ, సహకారం, అఖిల భారత అయ్యప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రాంబాబు, ఎం.వి.సుబ్రహ్మణ్యం, కమలాకర్, వీరభద్రం వారు సహకరించారు. సాకేతపురి వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై.కామేశ్వరరావు, సేవకులు రాంప్రసాద్, తాళ్లూరి నాగేశ్వరరావు, జాదవుల గోవర్ధన్, అయ్యప్ప, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేటు విద్యాసంస్థల హోర్డింగ్, ఫ్లెక్సీలను తొలగించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్**

**కాటారం, మే 25, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రయివేటు కార్పోరేటు విద్యాసంస్థల హోర్డింగ్‌లను, ఫ్లెక్సీలను తొలగించాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహయ కార్యదర్శి బొడ్డు కిషోర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ప్రయివేటు, కార్పోరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా రెచ్చిపోయి హోర్డింగ్‌లను, ఫ్లెక్సీలను ప్రధాన కూడళ్లలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇంతా జరుగుతున్న కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలు వేలల్లో మూతబడ్డాయని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను దెబ్బతీయడమే లక్ష్యంగా పెట్టుకొని అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మండలకేంద్రంలో విచ్చలవిడిగా హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి దొంగ ప్రచారాలు ప్రయివేటు కార్పోరేట్ విద్యాసంస్థలు చేస్తున్నాయన్నారు. విద్యార్థులను వారి



తల్లిదండ్రులను మభ్యపెడుతూ విద్యాసంస్థలో జాయిన్ కావాలని మభ్యపెడుతు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈవిషయంపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు స్పందించి మండలకేంద్రంలో అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లను, ఫ్లెక్సీలను పెట్టిన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి ఫ్లెక్సీల బ్యానర్‌లను తీపించి వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాగర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ ఎంసెట్ ఫలితాలలో రెజోనెన్స్ విజయభేరి

**ఖమ్మం విద్యా విభాగం, మే 25, ప్రభాతవార్త:**

2023 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ ఫలితాలలో రెజోనెన్స్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జిల్లాలోనే విజయభేరి మ్రోగించారు.గురువారం తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో ఇంజనీరింగ్ విభాగంలో పి. సాయి లక్ష్మి 1048, మౌక్తిక 1696, జోషిక శివాని 2905, రాజేష్ 3973 అస్మ 5447, మిధిలేష్ వర్దన్ 5940, పవణ్ సాయి తేజా 6520 ర్యాంకులు సాధిచారని ఈ స ందర్భంగా రెజోనెన్స్ డైరెక్టర్స్ ఆర్. వి నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్‌రావులు తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో నాజియ అంజుమ్ 1023, చంద్రిక లక్ష్మి 3993, బి. వినీల 4077, అమన్ 7895, సాయినేహ 7989, బీణ 7930 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రెజోనెన్స్ డైరెక్టర్స్ ఆర్. వి నాగేంద్ర కుమార్ అభినందనలు తెలిపారు.

# కాటారం వార్త



## క్షయవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి..

**మొగుళ్లపల్లి(భూపాలపల్లి), మే 25, ప్రభాతవార్త**

క్షయవ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని పిడిసిల్లా సబ్‌సెంటర్ వైద్యురాలు డా.స్వప్న అన్నారు. గురువారం మండలంలోని పిడిసిల్లా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ అధ్యక్షతన గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..వైద్యులు సూచించిన విధంగా తగు చర్యలు తీసుకుంటే వ్యాధి ధరిచేరకుండా ఉంటుందని. మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా తగ్గుతుందన్నారు. క్షయవ్యాధిపై ఆరోగ్య సిబ్బంది పెద్ద ఎత్తున విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యాధి సోకిన వారు పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని, ఆరోగ్య నిపుణుల సలహాలు, సూచనలు పాటిస్తే వ్యాధి మరల పునరావృతం కాకుండా ఉంటుందని వైద్యురాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, మండల సమైక్య కార్యదర్శి శోభ, ఆశా కార్యకర్త సుమలత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చల్లా



**కాటారం, మే 25, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఆసంపల్లి సమ్మక్క గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డిని సంప్రదించారు. దీంతో వారు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పడంతో పాటు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈమేరకు నారాయణ రెడ్డి దంపతులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వంగల జనార్దన్ చారి

**కాటారం, మే 25, ప్రభాతవార్త**



టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కాటారం మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వంగల జనార్ధన్ చారి మర్యాద పూర్వకంగా కలుసుకున్నట్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా విశ్వ బ్రాహ్మణ కులస్థుల సమస్యలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

# కేయూలో న్యాక్ పీర్ గ్రూప్ పర్యటనలు

**ఎడ్యుకేషన్ కేయూ, మే25 ప్రభాతవార్త :** కేయూ న్యాక్ గుర్తింపు కొరకు ఏడుగురు సభ్యులతో కూడిన న్యాక్ బృందం విశ్వవిదానయలయంలో 25నుంచి 27మధ్య పర్యటిస్తుందని, ఇందులో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలోని డాక్టర్ భీంరావు అంబేద్కర్ విశ్వవిద్యాలయ పూర్వపు ఆచార్యులు ఆచార్య సుగం ఆనంద్ నేతృత్వంలో బృందం ఉదయం నుంచి ప్రారంభించింది. ఇందులో భాగంగా బృందానికి పరిపాలన భవనంలో వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌సారథ్యంలో అధికారులు, ఎన్‌సీసీ కాడేట్‌ల ఖవాత్ గౌరవ వందనంతో ఘనస్వాగతం పలికారు. వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ విశ్వవిద్యాలయ నివేదికను కమిటీ హాల్‌లో పవర్‌పాయింట్ ప్రజంట్ చేశారు. గత న్యాక్ నుంచి విశ్వ విద్యాలయంలో తీసుకొచ్చిన మార్పులు, అవగాహన ఒప్పందాలు, నూతన కోర్సులు, సంస్కరణలు, విద్యార్థులకు అందించే సేవలు, వనరులు, సమీకరణ, పూర్వ విద్యార్థుల సంఘాలు, భవిష్యత్ ప్రణాళికలు వివరించారు. అనంతరం న్యాక్ బృందం మూడు టీమ్‌లుగా మారి విశ్వవిద్యాలయంలోని కామర్స్ కళాశాల, కంప్యూటర్‌సైన్స్ డిపార్ట్‌మెంట్, బయో టెక్నాలజీ డిపార్ట్‌మెంట్, లైబ్రరీ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బోటని డిపార్ట్‌మెంట్‌లు విశ్వ విద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ కో ఎడ్యుకేషనన ఇంగ్లీష్, కెమిస్ట్రి ఎడ్యుకేషన్, దూరవిద్యకేంద్రం, జియాలజి, గణిత శాస్త్రం, పరీక్షల విభాగం, లైబ్రరీ, భౌతికశాస్త్ర విభాగం పర్యవేక్షించారు. గ్రంథాలయంలో నెట్ వర్క్ పనిచేసే విధానం, విద్యార్థికి కావాల్సిన పుస్తకం, జర్నల్ ఏవిధంగా సంగ్రహిస్తాం, ఎంత మంది విద్యార్థులు వస్తు న్నారు. గ్రంథాలయ ఉద్యోగుల సంఖ్య, గ్రంథాల యానికి వెచ్చించే నిధులు అడిగి తెలుసు కున్నారు. దూరవిద్య కేంద్రంలో రిజిస్ట్రార్ సంచాలకులు ఆచార్య టి.శ్రీనివాసరావు విద్యార్థులకు అందించే సేవలు, భవిష్యత్ దూర విద్య ఉండే విధానం, తీసుకొస్తున్న మార్పులు, నూతనగా అందుబాటులోకి వచ్చిన స్టూడియో, దూరవిద్య పాఠాలు ఏవిధంగా ఏమాధ్యమమం ద్వారా వస్తున్నాయి. రేడియో పాఠాలు, సంఖ్య ను అడిగి తెలుసు కున్నారు. కామర్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్యకె. రాజిరెడినడ, బయో టెక్నాలజీ విభాగంలో డాక్టర్ ఏవీరావు. కంప్యూటర్‌సైన్స్ విభాగంలో డాక్టర్ డి.రమేష్, ఆంగ్ల విభాగంలో ఆచార్య కె.దామోదర్‌రావు, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్య టిశ్రీనివాసులు, నూతన పరిశోధన కేంద్రాలు ఉన్న కె హబ్ పరిశీలించారు.








## అర్హులకు మైనార్టీలకు రుణాలు అందించాలి

**పర్వతగిరి, మే 25, ప్రభాతవార్త**

మండలంలోని మైనార్టీ లోన్లు అర్హులకు కాకుండా అధికార పార్టీ వారికి కేటాయిస్తున్నారని మండల మైనార్టీలు ఆరోపిస్తున్నారు.తురకల సోమారం గ్రామంలో 20 మంది దరఖాస్తు చేసుకోగా 18 మంది అర్హులుగా అధికారులు నిర్ణయించారని,అందులో అర్హత లేని వారికి కాకుండా 16 మంది అభిప్రాయం మేరకు ఒకరికి కేటాయించాలని మైనార్టీలు సర్పంచిని,అధికారులను కోరగా పట్టించుకోవడంలేదని ఇప్పటికే లబ్ధిదారున్ని ఎంపిక చేశామన్నారు.అర్హత లేని వారికి లోను కేటాయించకుండా పేదవారికి,భూమిలేని వారికి కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్దార్ పాషా, షఫీ, ఇమ్రాన్, యాకుబ్ పాషా, మైముద్, అన్వర్, జరినా పాహిన్, అబ్దుల్ పాషా, ముహముద్, భాష, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## సానికొమ్ముకు సముచిత స్థానం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

శ్రమజీవుల హక్కుల సాధనకై సమర శంఖం పూరించి శ్రామిక శక్తి సత్తా చాటిన అలుపెరుగని శ్రామికుడు శ్రమ శక్తి అవార్డు గ్రహీత, సానికొమ్ము శంకర్‌రెడ్డికి సముచిత స్థానం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన జీఓ, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి కమిటీలో రాష్ట్ర వేజ్ బోర్డు కమిటీ సభ్యుడిగా సానికొమ్ము నియామకంపై సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నుంచి శంకర్‌రెడ్డి నియామకంపై ఉత్తర్వులు అందాయి. కాగా శంకర్ రెడ్డి ప్రస్తుతం ఐటీసీ, శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్ అధ్యక్షులుగా, బిఆర్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ తనదైన శైలిలో శ్రామిక సేవకే అంకితం అయ్యారు. తన పనితనాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పించే విధంగా ప్రస్తుతం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా ఎంపిక చేసింది. శ్రామిక శక్తి పక్షాన నిలిచి వారి కష్టాలను కడతేర్చేందుకు అహర్నిశలు కృషి చేసిన సానికొమ్ము ప్రస్తుతం వేజ్ బోర్డు ద్వారా ముందు ముందు సేవలు విస్తృతపరిచేందుకు సిద్ధమవుతున్నారు. కాగా సానికొమ్ము శంకర్‌రెడ్డికు రాష్ట్రస్థాయిలో సముచిత స్థానాన్ని కల్పించిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో పాటు బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు గజ్జి రాంబాబు, బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డ్ చైర్మన్ పి.నారాయణకి, ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## కేయూ అభివృద్ధిలో మేము సైతం..



**ఎడ్యుకేషన్ కేయూ, మే25 ప్రభాతవార్త :** కేయూలో రేపటి నుంచి పర్యటించబోతున్న న్యాక్ టీం నేతలు యూనివర్సిటీ లేడీస్‌హాస్టల్ పరిసరాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంను రెండవరోజు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కాంట్రాక్టు అధ్యాపక సంఘం జాక్ చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు, పార్ట్‌టైం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధిలో పార్ట్‌టైం కాంట్రాక్టు అధ్యాపకుల భాగస్వామ్యం చాలా కీలకమైందని, నిరంతరం యూనివర్సిటీ అభివృద్ధికై తమ కృషిని కొనసాగిస్తున్నారని అదే తరహాలోనే రాష్ట్రంలో అగ్రగామి యూనివర్సిటీగా కేయూను అభివృద్ధిలో నిలపడానికి ముందువరుసలో ఉంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంట్రాక్టు అధ్యాపక సంఘం నేతలు డాక్టర్ బి.సతీష్, డాక్టర్ మామిడి లింగయ్య, డా.చిర్ర రాజు, డా.రవీందర్, డా.సాధురాజేష్, డా.బివి వెంకట గోపినాథ్, డా.అరూరి సూర్యం, డా.జుల సత్య, డా.రాజు, డా.కత్తి యాకయ్య, డా.శ్రీనివాస్, డా.మంజుల, డా.ప్రసాద్, తాత్కాలిక అధ్యాపక సంఘ నేతలు డా.డి.నరేందర్‌నాయక్, డా.తిరునహరి శేషు, డా.బి.శ్రీధర్, డా.కిరణ్‌కుమార్, డా.రాజేంద్రప్రసాద్, డా.రజనికుమార్, డా.సుధీర్, డా.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే25 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గురువారం ఎమ్మెల్సీ తెలంగాణ భవనం సెక్రటరీ అయిన సీనియర్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథం, డాక్టర్ కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎస్ఐ

**పర్వతగిరి, జూన్ 25, ప్రభాతవార్త**



మండలంలోని అనంతారం, నారాయణపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్ఐ దేవేందర్ సందర్శించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వడ్ల ఎగుమతి, దిగుమతి, తరుగు విషయాల్లో ఎదైనా ఇబ్బందులు ఏర్పడినట్లయితే వెంటనే సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

## టీఎస్ ఐసెట్ పరీక్ష ప్రశాంతం

**ఎడ్యుకేషన్ కేయూ, మే25 ప్రభాతవార్త :**

ఎంబీఏ/ ఎంసీఏ2023 సంవత్సరంలో ప్రవేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న టీఎస్‌ఐసెట్ 23కి ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ ఆచార్య పి.వరలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు పురుషులు 37112మంది, మహిళలు 38815మంది, ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు నమోదు చేసుకున్నట్లు, వీరిలో 4450మంది ఉర్దూ మాధ్యమం ఎంపిక చేసుకున్నట్లు 325మంది దివ్యాంగులు ఉన్నట్లు, ప్రవేశ పరీక్ష 26, 27తేదీలలో రెండు సెషన్‌లలో ఒకటి ఉదయం 10గంటల నుంచి 12.30వరకు రెండవ సెషన్ మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. ఒరిజినల్ ధ్రువీకరణ పత్రం వెంట తీసుకుని రావాలని, బ్లూ, బ్లాక్ పెన్, ఉదయం సెషన్ అభ్యర్థులు ఉదయం 8.30 నుంచి సెంటర్‌లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం సెషన్ అభ్యర్థులను ఒంటిగంట నుంచి సెంటర్‌లోకి అనుమతిస్తారని, నిబంధన అమలులో ఉన్నట్లు మరిన్ని వివరాలకు టీఎస్ఐసెట్ వెబ్‌సైట్ చూడాలని ఆచార్య వరలక్ష్మీ తెలిపారు.

# ఉపాధి కూలీలకు నేరుగా డబ్బులు అందుకునే అవకాశం

**- పోస్టల్ సూపరిండెంట్ నర్సింహస్వామి**

చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త



దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉపాధి కూలీలకు నేరుగా ఇంటి వద్దే డబ్బులు అందుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వరంగల్ డివిజన్ పోస్టర్ సూపరిండెంట్ ఎం.నర్సింహస్వామి అన్నారు. చెన్నారావుపేట తపాలా కార్యాలయాన్ని ఆయన గురువారం సందర్శించారు. రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల కూలీలు దూర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అన్నారు. అంతేగాక కొంత మందికి ఖాతాలు సైతం లేవన్నారు. అలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని కూలీ డబ్బులు ఇంటివద్దే ఇచ్చే అవకాశాన్ని తాము అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ కమీషన్ను సంప్రదించామన్నారు. దీనిపై సంబంధిత అధికారులు తమకు హామీ ఇచ్చారన్నారు. దీంతో డివిజన్లోని 480 పోస్టల్ ఆఫీసుల పరిధిలో అమలు చేస్తామన్నారు. కూలీలకు ఉపయోగ పడేలా కేరింగ్, ఐపిసిబి ఖాతాలు తెరుస్తామన్నారు. ఇలాంటి అవకాశాన్ని ఉపాధి కూలీలు వినియోగించుకోవాలన్నారు. ముందుగా పోస్టల్ సూపరిండెంట్ను సిబ్బంది బొకే ఇచ్చి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో పోతురాజు సహిత శ్రీపెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. ముదిరాజ్ కులస్తులంతా పిల్లా పాపలు కుటుంబ సభ్యులతో గుండి వద్దకు తరలివచ్చారు. కుల పెద్దలు, పూజారుల సమక్షంలో ప్రతిష్టాపన వేడుకలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న ఇలాంటి ఆచార సంప్రదాయాలను భలోపేతం చేసుకోవాలన్నారు. దీంతో ఆయా కులస్తుల ఐక్యమత్యానికి నిదర్శనమన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి, రైతుబంధు మండల సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ జడ్పిటిసి మాజీ ఎంపిపిలు రాంరెడ్డి, అశోక్, పరకాల రాజన్న, ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్, ఆలయ కమిటీ బాధ్యులు మెడబోయిన కుమారస్వామి, దాసరి అశోక్, చౌదబోయిన రాజు, చెన్నమల్లు, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కాంటాల జాప్యంపై రోడ్డెక్కిన రైతన్నల ఆందోళన

చెన్నారావుపేట,మే 25, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ రైతన్నలు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలో గురువారం నెలకొంది. స్థానిక ముగ్దుంపురం సమీపంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున నిల్వలు పేరుకుపోయాయి. రోజులు గడుస్తున్న రైతులు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. కాంటా అయిన ధాన్యం మిల్లర్లకు తరలించక మరికొన్ని కాంటా వేసేందుకు గోనె సంచులు లేక రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రోజుల కొద్ది నిరీక్షణ మరో వైపు వాతావరణంలో వస్తున్న అకస్మాత్తు వర్షాలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై విసిగి వేసారిన రైతులు ఉదయమే ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అధికారుల తీరును నిరసిస్తూ వారు నినాదాలు ఇచ్చారు.

**ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమణ..**

కాగా ఇతర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దారి గుండా వెళుతున్న ఎమ్మెల్యే ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకున్నారు. దీంతో రైతులు తమ బాధలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వాహనాలు రానిపక్షంలో రైతులే ప్రైవేటు వాహనాలు సమకూర్చుకొని ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఇందుకు వాహన ఖర్చులు సైతం అందిస్తామన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. అక్కడికి చేరుకున్న ఎస్ఐ నిలిచిపోయిన ట్రాఫిక్ను క్లియర్ చేయించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ ఇస్లావత్ గోపి, బిజెపి పార్టీ నాయకులు మంద కార్తిక్గౌడ్, ఇస్లావత్ రఘుపతి, నూనె కుమారస్వామి, ఇస్లావత్ రాములు, సురేష్, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సఖి సేవలపై అవగాహన సదస్సు



చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త

సఖీ కేంద్ర నిర్వాహకులు అందిస్తున్న సేవలపై గురువారం మండలంలోని జీడిగడ్డతండా, కాల్నాయక్ తండా గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సదస్సులో నిర్వాహకులు పలు విషయాలపైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందుకు సంబందించిన కరపత్రాలు వాల్పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోషల్ కౌన్సిలర్లు, నిర్మల దేవి, సుధ మాట్లాడుతూ బాల బాలికలు, యువతుల మహిళల హక్కులపై సఖీ అండగా నిలుస్తుందన్నారు. వారికి రక్షణ , బాల్య వివాహాల నిషేదంపై పోరాడుతామన్నారు. అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న లైంగిక వేదింపులు దురాచారాలు, మహిళల అక్రమ రవాణా వంటి వాటిని అరికట్టాలన్నారు. ఇందుకోసం 181,1098. 100, 0870-2935014 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత, అంగన్వాడీ టీచర్ గుగులోతు కుంద, సునిత, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త

మండలంలోని శంకరంతండా గ్రామంలో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు భూక్యా మోహన్ తండ్రి భూక్యా సార్య అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్నాయక్ ఆధ్వర్యంలో తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, గ్రామ సర్పంచ్ భద్రునాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరోద్దిన్, మైబుసింగ్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం



నర్సంపేట, మే 25, ప్రభాతవార్త

కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన కార్మిక సంఘం నాయకులకు గుర్తిస్తూ ఇచ్చిన మేడే పురస్కార అవార్డులు వరంగల్ జిల్లాలో జిల్లా స్థాయి అవార్డులు 2023 సంవత్సరం మేడే శ్రమశక్తి అవార్డులను అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలడుగుల రమేష్లకు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు జి రాంబాబు యాదవ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంఘటిత అసంఘటిత కార్మికులకు అనేక హక్కులను కల్పిస్తూ ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం నిలబడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించుకోవడం మనందరి ధర్మమని అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఇంచార్జి నాయిని రవి, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు రామాతార, 108 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల రవి, వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకులు భోగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త



నర్సంపేట రూరల్ మండలం రాంనగర్, రాజేశ్వరరావు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కుల మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న దొంతి

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ 19వ వార్డుకు చెందిన మహాదేవుని జగదీష్-కిరణ్ తండ్రి కీ.శే.మహాదేవుని భద్రయ్య గారి దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, దండెం రతన్ కుమార్, జన్ను మురళి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఇంటర్ విద్యార్థినికి తస్లీమా సన్మానం

### జూన్ 2 న ముంజాలను ప్రభుత్వం ఆదుకోవాలి



ములుగు, మే 25, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్‌లో ప్రథమ స్థానంలో పాసైన ఉద్యమకారుడు ముంజాల బిక్షపతి కుమార్తె ముంజాల సాయి శ్రీని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ గురువారం ములుగులో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో శ్రమకోర్చి తమ పిల్లలను చదివిస్తారని, వారి కలలను సాకారం చేసే దిశగా ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. జూన్ 2 నుండి జరిగే తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో ఉద్యమకారుడైన ముంజాల బిక్షపతి గౌడ్‌ను ఆదుకోవాలని అన్నారు. ములుగు జిల్లా సాధనలో ఆయన ఎంతో కృషి చేశారని, సాయి శ్రీ ఉన్నత చదువులకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ లో తెలంగాణ మహాసభలో నల్లెల రాజయ్య, శానబోయిన అశోక్, గూడూరు మహిపాల్, భాస్కర్ రెడ్డిలతో కలిసి పోరాటం చేశాడని వివరించారు. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి రాయిని గూడెం రచ్చబండ కు వస్తే అక్కడి నుండి ముంజాల బిక్షపతిని అర్ధరాత్రి అతనితో పాటు 15 మందిని అరెస్టు చేసి వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆమె తెలిపారు. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మా కుటుంబానికి ఎంతో సహాయ సహకారాలు అందించిందని అన్నారు.

## తునికాకు బోనస్ లేనట్లేనా..?

-అటవీ శాఖపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణం

-ఏజెన్సీ కూలీల పొట్టకొడుతున్న వైనం

-శ్రమ దోపిడికి గురవుతున్న వేలాదిమంది ప్రజలు

-కాంగ్రెస్ పార్టీ కిసాన్ మండల ఉపాధ్యక్షుడు మోరె బిక్షపతి



మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ గ్రామాలలో తునికాకు కూలీలకు రావాల్సిన తునికాకు బోనస్ డబ్బులు లేనట్లేనా .. అని ఆరోపణలు వస్తున్నాయి. పలు దఫాలుగా బోనస్ డబ్బుల విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అటవీ శాఖ అధికారులను కూలీలతో కలిసి రేంజ్ కార్యాలయాలకు వెళ్ళి నిలదీసినప్పటికి ఇదిగో .. అదిగో అని చెప్పడమే కానీ చెల్లించిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ కిసాన్ మండల ఉపాధ్యక్షుడు మోరె బిక్షపతి అన్నారు. తాడ్వాయిలో విలేకర్లతో మాట్లాడుతూ .. ఖాయ, కష్టం చేసిన కూలీలు తమకు రావాల్సిన తునికాకు బోనస్ డబ్బులను, అటవీ శాఖ అధికారులను అడిగితే నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంగా ఒక్కొక్క కూలీకు రూ.5వేల నుండి రూ.15వేల వరకు ఒక్కొక్క ఇంటిలో రూ.50వేల దాక బోనస్ రావాల్సి ఉందన్నారు. మండలం పరిధిలోని 18 గ్రామపంచాయతీల్లో సుమారు రూ.1.5కోట్ల బోనస్ డబ్బులే చెల్లించాల్సి ఉంటుందన్నారు. అటవీ శాఖ కార్యాలయాల్లో ఈ బోనస్ డబ్బుల జాబితా ఉన్నప్పటికి డబ్బులను చెల్లించకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. కంప్యూటర్‌లో కూలీల జాబితా గల్లంతైందని, సమస్యను దాటవేయడమే తప్ప డబ్బులు చెల్లిస్తామని, సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా బ్యాంకు ఖాతాలలో వేయకుండా కూలీలకు నేరుగానే చెక్కుల రూపంలో వేయాలన్నారు.

## లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలి

### ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని



ములుగు, మే 25, ప్రభాతవార్త :

6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరంలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. గత విద్యా సంవత్సరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయబడి ఆశించిన ఫలితాలను సాధించిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం 2023-24 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు లిప్ ప్రోగ్రాం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత విద్యా సంవత్సరం జిల్లాలో ఉన్నటువంటి 265 ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు పేరున విద్యార్థులలో తెలుగు, ఆంగ్లం, గణితం విషయాలలో ఆశించిన అభ్యసన సామర్థ్యాలు రాబట్టటానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి తరగతి గదిలో బోధన అభ్యసన కార్యక్రమాన్ని ప్రభావితం చేసే విధంగా బోధన ఉపకరణాలు ఉపయోగిస్తూ పాఠ్యాంశం బోధన చేయాలని, అదేవిధంగా పాఠ్యప్రణాళిక రూపొందించుకొని విద్యార్థి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన జరగాలని నిర్దేశించడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా వారాంతపు పరీక్ష మరియు మాసవారి పరీక్ష నిర్వహించి విద్యార్థి యొక్క అభ్యసన సామర్థ్యాలు వాటి యొక్క ప్రగతిని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామర్థ్యాల సాధన శాతం గణనీయంగా పెరిగినందున ఈ విద్యా సంవత్సరంలో 6 నుండి 9వ తరగతి వరకు లిప్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు డీఈఓ వివరించారు. దీనిలో భాగంగా జిల్లా స్థాయి అధికారులకు, పర్యవేక్షణ అధికారులకు మరియు వివిధ సబ్జెక్టుల్లో ఉన్నటువంటి విషయ నిపుణులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో ఉన్నటువంటి 265 ప్రాథమిక పాఠశాలల్లో, 45 ప్రాథమికోన్నత పాఠశాలల్లో, 40 ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమం సంవత్సరం పాటు నిర్వహిస్తామని తెలిపారు. లిప్ కార్యక్రమం 1 వ తరగతి నుండి 9 వ తరగతి చదువుతున్న సుమారు 17 వేల మంది విద్యార్థులకు ఏడాది పొడవున నిర్వహించడం జరుగుతుందని డీఈఓ పేర్కొన్నారు. దీనికి గాను జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేయుచున్న విషయ నిపుణులకి ఈ వేసవి కాలంలో శిక్షణ ఇచ్చి పాఠశాల ప్రారంభం అయ్యేసరికి వారిని పూర్తి సంసిద్ధం చేసి అభ్యసన అభివృద్ధి కార్యక్రమం విజయవంతం కావడానికి విద్యాశాఖ ప్రయత్నం చేస్తుందని డీఈఓ వివరించారు. క్వాలిటి విద్యా కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం నిర్వహించిన తొలిమెట్టు కార్యక్రమంతో విద్యార్థుల్లో ఆశించిన సామర్థ్యాలు వచ్చాయని తెలిపారు. 11 వేల మంది విద్యార్థులు ఆగస్టు మాసంలో ప్రారంభ పరీక్ష నిర్వహించి వారి యొక్క సామర్థ్యాల స్థాయిని నిర్ధారించి తొలిమెట్టు కార్యక్రమం తర్వాత మార్చి నెలలో తుది పరీక్ష నిర్వహించి సామర్థ్యాల సాధనను తిరిగి పరిశీలించడం జరిగిందని అన్నారు. ఆగస్టు మాసంలో తెలుగు విషయంలో చదవగలిగిన వారు 35 శాతం ఉన్నట్లయితే మార్చి నెలలో వారు 70 శాతానికి పెరిగిందని, రాయగలిగే వారు 10 శాతం ఉంటే మార్చి నెలలో 40 శాతానికి పెరిగిందని తెలిపారు. ఆంగ్లంలో విషయంలో ఆగస్టు మాసంలో చదవగలిగిన వారు 25 శాతం ఉంటే మార్చి నెలలో 60 శాతానికి పెరిగిందని, రాయడంలో 12 శాతం ఉన్న పిల్లలు మార్చినాటికి 40 శాతం పెరిగిందని పేర్కొన్నారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలను గమనించినట్లయితే ప్రారంభ పరీక్షలో 30 శాతం ఉన్న విద్యార్థుల సంఖ్య తుది పరీక్ష నాటికి 62 శాతం పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు లిప్ అమలు చేసి విద్యార్థుల్లో ఆశించిన సామర్థ్యాలను రాబట్టనున్నామని ఆయన పేర్కొన్నారు.

## అడవి బిడ్డలకు వైద్యం కష్టాలు

-గొత్తికోయ మహిళలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్ళాల్సిందేనా ..?

-గొత్తికోయగూడెంలో వైద్యోనారాయణ అంటున్న మహిళలు

-అంబులెన్స్‌లో ములుగు ఆసుపత్రికి తరలించిన వైనం

-అంబులెన్స్ రాకుంటే గర్భిణీ మహిళలు ప్రాణాలు పోవడమే



మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ అడవుల్లో నివసిస్తున్న గొత్తికోయ గిరిజనులకు వైద్యం కష్టాలు ఏర్పడుతున్నాయి. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బయ్యక్కపేట సమీప అడవుల్లో మునసమ్మపెంట గూడెంలో గొత్తికోయ గిరిజనులు నివసిస్తున్నారు. మడకం కమల అనే మహిళ గర్భిణీకి బుధవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో రాత్రంతా ఇబ్బంది పడింది. గ్రామపంచాయతీ దూరంలో ఉండడంలో వలన చెట్ల మందులతోనే గొత్తికోయలు సరిపెట్టారు. ఈ విషయం గ్రామసర్పంచ్‌కు తెలిపారు. గూడెం సమ్మిరెడ్డి తన ట్రాక్టర్ ద్వారా రోడ్డుకు తరలించారు. ఈ విషయాన్ని తాడ్వాయి ఆసుపత్రికి తెలపడంతో వెంటనే అంబులెన్స్‌ను పంపించారు. ఎండ తీవ్రత కావడంతో మడకం కమల ఇబ్బందులు పడింది. ఒక వైపు ఎండ తీవ్రత కడుపులో నొప్పులు విషమించడంతో దాహంతో అలమటించింది. ఆసుపత్రి సమీపానికి రాగానే అంబులెన్స్‌లోనే గొత్తికోయ మహిళకు అంబులెన్స్ సిబ్బంది ప్రసూతిని చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. మడకం పరిధిలోని అడవిలో నివసిస్తున్న గొత్తికోయ గూడెంలలో గిరిజనులకు వైద్యం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణీ మహిళలు మాత్రం సమయానికి వైద్యం అందక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఏమైనా వ్యాధి సోకితే విషమించినట్లు అయితే ప్రాణాలు పోతున్నాయని అంటున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి గొత్తికోయగూడెంలకు వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. బయ్యక్కపేట సర్పంచ్ సమయానికి ఆదుకోకపోతే తన ప్రాణాలు పోయేవని గొత్తికోయగూడెం గిరిజనులు అంటున్నారు.

## శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



మంగపేట రూరల్, ప్రభాతవార్త :

మంగపేట మండలం రమణక్కపేట పాత సినిమాహాల్ కాలనీలో నిరుపేద కుటుంబంకు చెందిన శ్రీరాం కాంతారావుకు 3 నెలల క్రితం పెరలాసిస్ రావడంతో మంచానికి పరిమితమయ్యాడు. బాధితుడికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. రోజువారీ కూలీగా భార్య భర్త ఇద్దరూ కూలీ పనికి వెళ్తూ జీవనం సాగించేవారు. అనుకోకుండా కాంతారావుకు పెరలాసిస్ రావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతూ తనను తన పిల్లలను చూసుకోవల్సిన పరిస్థితి తన భార్యకు ఏర్పడింది.న కూలీ పనికి వెళ్తేగాని పూట గడవని పరిస్థితి, కనీసం ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవడానికి కూడా చేతిలో డబ్బులు లేని పరిస్థితి. వీరు పడుతున్న ఇబ్బందులను స్థానికులు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్‌కు తెలియజేయగా వారి కుటుంబాన్ని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి, తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ సహృదయంతో రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. తదనంతరం మల్లూరు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నరెడ్ల నాగలక్ష్మి(50) ఇటీవల మృతి చెందగా గురువారం జరిగిన దశదిన కర్మలకు రూ.3వేలు ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లూరు ఆలయ చైర్మన్ నూతిలకంటి ముకుందం, గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, ఎస్‌కే.అలీమ్‌పాషా, చిట్యాల శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేష్, మహేష్, చౌలం వేణు, వంశీ, కిరణ్, బోడ ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరిధాన్యం ప్రభుత్వ నిబంధనల మేరకే కొనుగోళ్లు

## - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**రఘునాథపల్లి, మే25 ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతులు పండించిన వరిధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల ద్వారా నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకే వరిధాన్యం కొనుగోలు చేస్తున్నామని తూకంలో ఎలాంటి అవకతవకలకుతావులేదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా మండలంలోని శివాజీనగర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.20లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ ధామంను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా సీడీపీ నిధుల ద్వారా రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళ కమ్యునిటి హాల్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీ ద్వారా ఐదు లక్షలతో చేపట్టిన ఎస్సీ కమ్యునిటి హాల్ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. శివాజీనగర్ గ్రామస్తుల కోరిక మేరకు అక్కెపల్లి గూడెం నుంచి శివాజీ నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంకొరకు రూ.3కోట్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్లకుమార్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, మండల మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, నామాల బుచ్చయ్య, తాటికొండ వెంకటేశ్, తిప్పారపు రమ్య, బిర్రు మధు, సర్పంచ్‌లు శివరాత్రి కొమురయ్య, గవ్వాని విజయ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

## - టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



**స్టేషన్‌ఘన్‌పూర్, మే25 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి నియోజకవర్గం లోని కార్యకర్తలు కృషిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని చాగల్లు గ్రామానికిచెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు చేపూరి రాజశేఖర్ గురువారం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఇందిర హాజరయ్యారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, రడపాక రాజ్‌కుమార్, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, ప్రశాంతి పాల్గొన్నారు.

# మార్క్‌ఫెడ్ ద్వారా రైతులు మక్కలకు మద్దతు ధర పొందాలి



**పాలకుర్తి, మే25 ప్రభాతవార్త :** మార్క్‌ఫెడ్ ద్వారా రైతులు మక్కలకు మద్దతు ధర పొందాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో టీఎస్ మార్క్‌ఫెడ్ (ఓడీసీ ఎమ్మెస్) ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం కొనుగోలు సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలను విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ ఒక్కంటికి రూ.1962 చొప్పున పొందవచ్చునన్నారు. రైతులు జనగామ వరంగల్ మార్కెట్‌కోసం వెళ్లి ఇబ్బంది పడకుండా రైతులకు అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఇక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. పరిసర ప్రాంతాల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు, మార్క్‌ఫెడ్ అధికారి మధుబాబు, పీఏసీఎస్ చైర్మన్ మైసిరెడ్డి, ఏఈవో శ్రావణి, పులిప్రభాకర్, వెంకన్న, వెంకటరెడ్డి, శ్రీనివాస్, రవీందర్ పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఛలో మహానాడును విజయవంతం చేయాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, మే25 ప్రభాతవార్త :** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తెలుగు వారి కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలోని రాజమహేంద్ర వరంలో ఈనెల 27, 28న జరిగే మహానాడుకు తెలుగు ప్రజలు తరలిరావాలని టీడీపీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు దేశంలో అనేకచోట్ల జరుగుతు న్నాయని తెలిపారు. విదేశాలలో కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని, అమెరికాలో కూడా ఈనెల 28న తెలుగు హెరిటేజ్ డే అని అక్కడ మేయర్ ప్రకటించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అంటే అది తెలుగు వారికి దక్కిన గౌరవం



అన్నారు. ఉభయ రాష్ట్రాల ప్రజలు, అబిమానులు, కార్యకర్తలు రాజమహేంద్రవరంలో జరిగే మహానాడులో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ప్రభాకర్ కోరారు.




## ధాన్యం తరలించడంలేదని రైతుల నిరసన




**పాలకుర్తి, మే25 ప్రభాతవార్త :** గత రెండునెలలుగా కాంటాలను వేసి వడ్లను తరలించడం లేదని గురువారం మండలంలోని విస్నూరు గ్రామ రైతులు రోడ్డుపై వడ్లబస్తాలను కాల్చి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ అకాల వర్షంతో వడ్లు తడుస్తాయని కాంటాలు వేసినా కూడా లాభం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కాంటాలు వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని వారు డిమాండ్ చేశారు.

**- స్పందించిన మంత్రి.. ధాన్యం తరలింపు ఆదేశాలు..:**


మండలంలోని విస్నూర్ గ్రామంలో రైతులు నిరసన వ్యక్తం చేసి వడ్లబస్తాలను కాల్చడంతో వెంటనే స్పందించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా పెట్టిన వడ్లబస్తాలను మిల్లుకు తరలించాలని ఆదేశించారు. వెంటనే తహసీల్దార్ పాల్‌సింగ్, సీఐ విశ్వేశ్వర్‌లు జోక్యం చేసుకుని మిల్లర్ల యజమాన్యంతో మాట్లాడి వెంటనే రెండులారీలను తెప్పించి విస్నూరు గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో దగ్గర ఉండి లారీ లోడ్‌లను తరలించారు.

## మట్టి తరలిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రామప్పకుంట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నా అధికారులు స్పందించడం లేదని జనగామ మండలం చీటకోడూరు గ్రామానికిచెందిన యువకులు నిరసనకు దిగారు. గత 15రోజులుగా కుంటలోని మట్టి యధేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ రామప్పకుంటలో ఇటాచ్చి, ట్రాక్టర్ల ముందు నిరసనకు దిగారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ గత వారం క్రితం జనగామ తహసీల్దార్ పర్యవేక్షించి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినా దొంగ చాటుగా మట్టిని తరలిస్తున్నాడని, జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై విచాణ జరిపి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా కలెక్టరన కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

## గాలివానతో రేకులషెడ్ నేలమట్టం



**రఘునాథపల్లి, మే25 ప్రభాతవార్త** రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామపరిధిలో పీఎంఆర్ ఆగ్రో ఇండస్ట్రీలో మంగళవారం సాయంత్రం వీచిన గాలివాన బీభత్సం, వడగళ్ల వర్షానికి రేకుల షెడ్డు నేలమట్టమైంది. ఈసందర్భంగా పీఎంఆర్ రైస్ మిల్లులోని ధాన్యం నిల్వ చేసేందుకు నిర్మించిన రేకుల షెడ్‌నేలమట్టం కావడంతో మిల్లు యజమాని పెండ్లి దిలీప్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. సుమారు రూ.4లక్షలు ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆరినతకంగా ఆదుకోవాలని తెలిపారు.

# బిజెపి తొమ్మిదేళ్ళ పాలనకు సాక్ష్యం జన్ సంపర్క్ అభియాన్

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇండార్జ్ మాధగాని శ్రీనివాస్‌గౌడ్




**వరంగల్ ప్రభాతవార్త మే 25:** భారతీయ జనతా పార్టీ తొమ్మిదేళ్ళ పాలనకు సజీవ సాక్ష్యం జన్ సంపర్క్ అభియాన్ అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఇంచార్జ్ మాధగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పార్టీ కార్యలయంలో జిల్లా అధ్యక్షులు కొడేటి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వరంగల్‌జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన ప్రాణాలికతను సిద్ధం చేసి జిల్లా బిజెపి నాయకులకు కార్యకర్తలకు పాతధికారులకు డివిజన్ అధ్యక్షులకు గ్రామాల మండల నాయకులకు అవగాహన కల్పించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి మహాజన సంపర్క్ అభియాన్ జిల్లా కన్వీనర్ భాకం మరి శంకర్ రాజకీయ రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 30 నుండి జూన్ 30 వరకు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో చేపడుతున్న మహాజన్ సంపర్క్ అభియాన్ సంబంధిత కార్యక్రమాలు చేపడతప్పందులకు అభినందనలు తెలిపారు. దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పడి మే 31 నాటికి తొమ్మిదేళ్ళ విజయవంతంగా పూర్తి చేసుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో జనసంపర్క్ అబియాన్ తో ప్రజలను చేరుకునే కార్యక్రమాలు త్వరలోనే చేపడుతున్నామని వీటన్నిటికీ పకడ్బందీ ప్రణాళికలు ఇప్పటికే చేపట్టామని రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా నాయకత్వం కలసికట్టుగా డివిజన్ అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జులు బూత్ అధ్యక్షులను బూతు లెవల్లో ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని ప్రతి ఇంటింటికి భారతీయ జనతా పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు అధికార టీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి చేరవేసే విధంగా పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వన్నాల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వన్నాల వెంకటరమణ 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ రావు, మల్లాడి తిరుపతి రెడ్డి, బన్న ప్రభాకర్, బండి సాంబయ్య యాదవ్, గంటా రవికుమార్, నియోజకవర్గ కన్వీనర్లు పొట్టి శ్రీనివాస్ గుప్తా, రత్నం సతీష్ షా, కాసు శిల్ప, ముంద్రాతి వెంకటేశ్వర్లు వడ్డెపల్లి నరసింహారాములు, ములుక ప్రసాద్, జిల్లా పదధికారులు, మోర్చా అధ్యక్షులు, మండల డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## బీసీ మహిళ నగర మేయర్ పై అవమానం హేయమైన చర్య

### రాష్ట్ర చేనేత విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు



**వరంగల్ ప్రభాతవార్త మే 25:** పద్మశాలి ఆడపడుచు వరంగల్ నగర ప్రధమ పౌరురాలు శ్రీమతి గుండు సుధారాణిని అవమాన పరిచిన వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర చేనేత విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా పద్మశాలి ముఖ్య నాయకుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ మధ్య కొత్తవాడలో చేనేత బెడ్ షీట్స్, కార్పెట్స్ కరీదు చెయ్యాలని తన లెటర్ ద్వారా కోరితే 10 కోట్ల కార్పెట్స్‌కు ఆర్డర్ వస్తే అది నేను ఇప్పించాను అని గొప్పలకు పోయి ఎన్నడూ లేని వింత పోకడలతో స్టాంపులు వెయ్యడం నగర మేయర్‌ను ఆహ్వానించక పోవడం సిగ్గు చేటన్నారు. గురువారం చేనేత కార్మికులకు బీమా బాండ్ల పంపిణీ అని ఫ్లెక్సీలలో మేయర్ ఫోటో చిన్నగా వేసి ఇతర కుల నాయకుల ఫోటోలు పెద్దగా వేసి అవమాన పరచడం హెయమైన చర్య అన్నారు. పద్మశాలీల సమావేశంలో ఇతర కుల నాయకుల ఫోటోలు పెద్దగా చిత్రకరించడంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర మొత్తం 10 నెలల క్రితం చేనేత కార్మికులకు బాండ్స్ పంపిణీ చెయ్యగా ఇంకా రెండు నెలలు ఐతే గడువు తీరే వాటిని వరంగల్ తూర్పులో చేనేత కార్మికుల ఇండ్లలో నుంచి తెప్పించి పంపిణీ అనే కొత్త నాటకానికి తెర లేపారని అన్నారు. మగ్గంపై కాలు వేసి పద్మశాలి సమాజాన్ని అవమాన పరిచిన ఎమ్మెల్యే, పద్మశాలి ఆడ పడుడును అగౌర పరచడం తీవ్రమైన చర్యగా జిల్లా పద్మశాలి సంఘం, పద్మశాలి ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హితువు పలికారు. తూర్పు నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లు కలిగిన సామాజిక వర్గం పై చిన్న చూపుకు ఓట్ల ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

**ఐనవోలు ప్రభాతవార్త మే 25:** మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేలా ప్రయత్నాలు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరూరి ఘట్టుమల్లు ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు డిఆర్డిఏ వారి సహకారంతో చేసిన బ్యూటీషన్ ఉచిత శిక్షణ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు యువతులు స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ పూర్తిచేసుకుని ఆర్థిక పరిపుష్టికి ఎదుగుతన్నారని అన్నారు. ఆరూరి ఘట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టుమిషన్ బ్యూటీషన్ వంటి స్వయం ఉపాధి రంగాలలో ఉచిత శిక్షణ అందించడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో పిడి శ్రీనివాస్, జడ్పివైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు,ఎంపిపి మార్నేని మధుమతి రవిందర్ రావు, ఎంపిడివో వెంకటరమణ, సెర్ప్ రాష్ట్ర ప్రాజెక్ట్ మెనేజర్ తక్కలపల్లి రవిందర్ రావు. వైస్ ఎంపిపి తంపుల మోహన్, జడ్పిటీసి ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, మల్లన్న ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, నందనం సోసైటి వైస్ చైర్మన్ తక్కల్లపల్లి చందర్ రావు, ఎపిఎం చీకటి రాజ్‌కుమార్, స్థానిక సర్పంచ్ జన్ను కుమార స్వామి, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మినిగాల సంపత్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, సిసిలు ప్రశాంత్, ఎల్లయ్య, శంకరయ్య, ప్రజాప్రతినిధులు అధికారులు మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

## టీఎస్ బిపాస్ నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు

## బహుళ అంతుస్తుల నిర్మాణాల అనుమతికై క్షేత్రస్థాయిలో స్థలాల పరిశీలన

## జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. గురువాయం ఆయన బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ధర్మసాగర్ రిజర్వాయర్, ధర్మసాగర్ 60 ఎంఎల్‌డి నీటి శుద్ధీకరణ కేంద్రం, వడ్డెపల్లి ఫిల్టర్ బెడ్, కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్‌లను పర్యటించి వరంగల్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ధర్మసాగర్, వడ్డెపల్లి, కేయూ, దేశాయిపేట ఫిల్టర్‌బెడ్‌లలో త్రాగునీటి సామార్థ్యం రోజు పంపింగ్ అవుతున్న వాటర్ శుద్దీకరణ జరుగుతున్న నీరు, రోజు నీటి సరఫరా ఎంత జరుగుతుందో ఎన్ని రిజర్వాయర్లు, ద్వారా అందజేసి వేసిన పైప్‌లైన్లు మొదలగు గుణాంకాలను కమీషనర్ పరిశీలించారు. అనంతరం టీఎస్‌బిపాస్ నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషాట ప్రకటనలో తెలిపారు. బల్దియా పరిధిలోని పలు బహుళ అంతస్తుల నిర్మాణాల అనుమతి కోసం దరఖాస్తులను స్వీకరించిన నేపథ్యంలో కమీషనర్ ఆయా ప్రాంతాల స్థలాలను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫాతిమా జంక్షన్ ప్రాంతంలో ఎన్ఐటి ఎదురుగా గల చైతన్యపురి ప్రాంతంలో బహుళ నిర్మాణ స్థలాన్ని కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డా.రాజేష్, ఈఈలు శ్రీనివాసరావు, రాజయ్య, టిపివో బషీర్, సుష్మా, శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ రామాంజనేయులు, పబ్లిహెల్త్ ఈఈ రాజ్‌కుమార్, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు, ఏఈలు తదితరులు ఉన్నారు.





## వంతుల నీరటి తనము కొనసాగించాలి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 25:** వంతుల నీరటి తనము కొనసాగించాలని డిప్యూటీ తాసిల్దార్ కు బాధితులు గురువారం కొత్తపల్లి గ్రామానికి చెందిన నీరటి తనము గత పది దిశాబ్దాలుగా తాతవారసత్వంగా ఐతు కుటుంబాలు వంతుల వారిగా సంవత్సరానికి ఒక్కరు నీరటి ఉద్యోగం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నా మని ఈ ఐదు కుటుంబ సభ్యుల లో ఒక్కరికి మాత్రమే ఉద్యోగం ఇచ్చి తెలంగాణ ప్రభుత్యం ఐదు కుటుంబాలను రోడ్డున పడేసే జీవోను రద్దు చేస్తూ వంతల ఉద్యోగాన్ని కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రంలో నాగుల పెంటయ్య నాగుల రాజమల్లు నాగుల లింగయ్య నాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శివప్రసాద్ సంవత్సరికంలో పాల్గొన్న రాష్ట్రఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని రామంత పూర్‌లో డాక్టర్.శివప్రసాద్‌రావు సంవత్సరికానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్,మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శివప్రసాద్‌రావు ఒక మారుమూల పల్లెటూరి గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి డాక్టర్ పట్టా పొందారు.హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఆర్ఎంవోగా సేవలు అందించి,ప్రజల మన్ననలు పొందారు.హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఆర్ఎంవోగా సేవలు అందించి,ప్రజల గ్రామీణ ప్రాంతాల్లో ధర్మపురి వెల్గటూర్ తదితర ప్రాంతాల్లో డాక్టర్‌గా చాలా సేవలు అందించిన ఒక మంచి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వారితో పాటు సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే



పాపారావు, జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కైరి భూమాగౌడ్ తదితరులు ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి

### -గంగాధర సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్లా అబిలాష్

గంగాధర ప్రభాతవార్త: గంగాధర మండల పరిధిలోని ఫర్టిలైజర్స్ షాపు యజమానులను రైతులకు అందించే విత్తనాలు, ఎరువులు మండల కేంద్రంలో లైసెన్స్ కలిగియుండి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలు అందజేయాలని నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. రైతులు ప్రభుత్వ వ్యవసాయ అధికారులు సూచించిన నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని దళారుల మాటలు నమ్మి నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులను మోసం చేసే నాణ్యతలేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కోట శ్వేత, తదితరులు పాల్గొన్నారు.




## రైస్ మిల్లర్లతో కుమ్మక్కైరైతులను దోపిడీ చేస్తున్న ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం



పెద్దపల్లి, ప్రభాతవార్త. రైస్ మిల్లర్లతో ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం కుమ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, కొత్తపల్లి ఐకెపి సెంటర్‌ను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు గురువారం సందర్శించి రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం అమ్మకానికి ఐకెపి మార్కెట్ యార్డులకు తీసుకొని వస్తే 30 రోజులు అయినా ధాన్యం సరిగ్గా కొనుగోలు చేయడం లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 కిలోల 700 గ్రాములు ఉండగా, ఒక బస్తాకు 42, 43 కిలోలు తూకం పెడుతూ కూడా రైస్ మిల్లులకు ధాన్యం వెళ్లాక 2 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని అన్నారు. తద్వారా ఒక రైతు క్వింటాల్‌కు 7 నుంచి 10 కిలోల వరకు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలను పట్టించుకోకుండా అధిక స్థాయిలో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు తమ ధాన్యం తూకం వేసినా కూడా ఇప్పటి వరకు ట్రక్ షీట్లు ఇవ్వడం లేదంటూ చెప్పడంతో స్థానిక డిఎస్ఓకు ఫోన్ చేసి రైతుల సమస్యలను వివరించి, ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు ట్రక్ షీట్స్ ఇచ్చేలా చూడాలని అన్నారు. లేకపోతే రైతులతో కలిసి కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

# తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తామని ఏరియా జిఎం ఎ.మనోహర్ అన్నారు. వేడుకల ఏర్పాట్లపై గురువారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధాన వేడుకలు నిర్వహించే డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఏర్పాట్లు ఘనంగా చేయాలని, జిఎం కార్యాలయం, గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద జాతీయ జెండాను ఎగురవేయడం, మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో పండగ వాతావరణం కనపడాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఉత్తమ గృహాల ఎంపికను కోరుకునే వారు వారి పేర్లను పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఇవ్వాలని, ఉత్తమ గృహాల ఎంపిక కమిటీ సభ్యులు ఇండ్లను పరిశీలిస్తారని తెలిపారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఫైనాన్స్ మేనేజర్ ధనలక్ష్మి



భాయ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎఆర్ఎస్ సూపరింటెండెంట్ మాధవ రావు, అధికారులు చంద్రశేఖర్, జె.సునీత, వెంకట మోహన్, శ్రీరంగారెడ్డి, పివి.రమణ, సురేష్‌బాబు, రాంరెడ్డి, ప్రతాపగిరి రాజు, మండల శ్రీనివాస్, రాధాక్రిష్ణ తదితరులున్నారు.

## రాష్ట్ర టీఎన్జీవో నాయకులకు రాజన్న ప్రసాదం

వేములవాడ, ప్రభాతవార్త : రాష్ట్ర టీఎన్జీవో నాయకులకు రాజన్న ఆలయ పిఆర్‌వో చంద్రశేఖర్ స్వామివారి ప్రసాదం అందజేశారు. కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన మామిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లు నియామకమై మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా మరియు కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శిలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దారం శ్రీనివాస్, సంగెం లక్ష్మణ్‌రావులకు రాజన్న కండువా కప్పి లడ్డూ ప్రసాదాన్ని పిఆర్‌వో చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని స్వామివారి దర్శనార్థం ఆహ్వానించారు.

## ఓగులాపూర్ 9వ వార్డు సభ్యుడు శేఖర్ మృతి



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యుడు కొండ శేఖర్ (48) గురువారం మృతి చెందారు. మూడు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురికాగా ఆయనను జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి వైద్యుల సూచన మేరకు కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కాగా గురువారం తెల్లవారుజామున శేఖర్ చికిత్స పొందుతూనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అయితే శేఖర్ వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు అంటున్నారు. ఇదిలా ఉండగా శేఖర్ మృతి పట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశంతో పాటు వార్డు సభ్యులు నివాళులు అర్పించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ లు, ఓబులాపూర్ లోని శేఖర్ ఇంటి వద్దకు వెళ్ళి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం



చొప్పదండి ప్రభాతవార్త: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ప్రధాన ఆలయానికి చొప్పదండి పట్టణానికి చెందిన తెలంగాణ ట్రాన్స్‌కో లైన్‌మెన్ బండారి మల్లయ్య లక్ష్మి దంపతులు ఆలయ ట్రస్టు సభ్యులకు 51,116/- రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనీయమని సాయిబాబా ఆలయ ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక ట్రస్టు సభ్యులు దండె లింగయ్య, దూస రాము, తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల కాపరుల సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని గొర్ల కాపరుల సహకార సంఘం నూతన కమిటీని ఎన్నికల అధికారి నేతృత్వంలో నియమించారు. అధ్యక్షులుగా గుంటి మల్లయ్య, ఉపాధ్యాక్షులుగా కచ్చు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏముండ్ల అనిల్, క్యాషియర్‌గా గొస్కుల కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా నిట్టు శ్రీనివాస్, మహిళా డైరెక్టర్లుగా బైర అరుణ కనుకయ్య, కచ్చు కవిత బీరయ్య, గౌరవ సలహాదారులుగా కచ్చు రాజమల్లు, బైర వీరేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మండల కేంద్రంలో డబుల్ రోడ్డు ఏర్పాటు చేయాలి



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
నూతనంగా ఏర్పడిన కన్నాయిగూడెం మండల కేంద్రంలో ప్రధాన రహదారిని విస్తరించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రం నడి ఊరిలో నుండి ప్రధాన రహదారి సింగిల్ రోడ్డు అవడం వలన భారీ వాహనాల రాకపోకలకు గాని మండల ప్రజల, వ్యవసాయ పనుల నిమిత్తము ప్రయాణించే సమయంలో మండల ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో రహదారిపై రెండు వాహనాలు ఏదురుపడినప్పుడు వాహనాలు తొలగి వెళ్ళడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే వాహనదారులు సైతం సింగిల్ రోడ్డు వలన ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నిత్యం రహదారి గుండా సమ్మక్క సాగర్ బ్యారేజ్ వరకు బారి వాహనాలు, యంత్రాలు వెల్లుతున్నాయి. ఆ సమయంఅలో గుర్రెవుల, కన్నాయిగూడెం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టీ మండల కేంద్రంలోని సింగిల్ రోడ్డును, డబుల్ రోడ్డుగా ఏర్పాటు చెయ్యాలని మండల ప్రజలు, అంటున్నారు. మండల కేంద్రంలో డబుల్ రోడ్డుతోపాటు, కన్నాయిగూడెం మండల గ్రామాల నుండి బైపాస్ రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రజలు ఆరోపిస్తున్నారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో ప్రజల ఇబ్బందులను గమనించి వెంటనే కేంద్రంలో ప్రధాన రహదారి డబుల్ రోడ్డును ఏర్పాటు చేసే దిశగా మండల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-ములుగు భూపాలపల్లి జిల్లాల రైతు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య**

ముప్పనపల్లి గ్రామం నుండి కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాల వరకు డబుల్ రోడ్డు వేయడానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. కానీ అటవీశాఖ అధికారులు రోడ్డు నిర్మాణంను అడ్డుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అటవీశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రజల అభివృద్ధి కొరకు, వారి ఇబ్బందులను గమనించి ముప్పనల్లి నుండి కన్నాయిగూడెం వరకు రోడ్డు విస్తరణ పనుల ఏర్పాటు సహకారాన్ని అందించాలి.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**-మండలంలోని రైతులందరూ సదస్సును వినియోగించుకోవాలి**

**-మండల వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
ఆయిల్ పామ్ సాగుపై ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలంలోని రైతులు ఈ రానున్న సీజన్‌లో 1000 ఎకరాలు పామ్ ఆయిల్ మొక్కలు నాటుకోవడంకి సిద్ధంగా ఉన్నాయి. కావున ఈ పంటపై రైతులకు అవగాహన కల్పిస్తూ సాగు చేయడానికి సిద్ధంగా ఉన్న రైతుల నుండి అప్లికేషన్స్ తిసుకోవడం జరుగుతుంది. కావున ఆసక్తి ఉన్న రైతుకు ఏకరానికి 57 మొక్కలు, డ్రిప్ అందించడం జరుగుతుంది. కావల్సిన డాక్యుమెంట్స్ రెవెన్యూ లాండ్ పట్టా పాస్ బుక్, ధరణి, వన్ బి, ఆధార్, బ్యాంక్ అకౌంట్, నీటి వసతి, బోరు లేదా బావి ఉండాలి. ఆయిల్ పామ్ సాగు కోసం న్యూ అప్లికేషన్స్ చేసుకోవడం, సబ్సిడి వివరాలు, తోటల్లో మేలైన యాజమాన్యం, అధిక దిగుబడులకు వ్యవసాయ, ఉద్యాన వాఖ అధికారుల, డ్రిప్ కంపెనీ అధికారుల సూచనలు, ఆయిల్ పామ్ నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమవుతుంది. మొదటి 3 సంవత్సరాలు చెట్లు ఆరోగ్యవంతంగా పెరిగేందుకు పోషక యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే 4వ సంవత్సరం నుండి మంచి దిగుబడి వస్తుంది. ఈ పంటోల చెట్ల వయసును బట్టి ఎరువుల వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహనక కార్యక్రమం మండలంలోని రైతులు అందరూ గోవిందరావుపేట రైతు వేదికలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహింబడుతుందని, కావున రైతులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జితేందర్‌రెడ్డి తెలిపారు.

## భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి



**గణపురం, మే 25, ప్రభాతవార్త :**
చిన్నారులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కాంగ్రేస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ జోడు ప్రదీప్-రాణిల కుమార్తెలు లాలిత్య, రిషికల నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి ఆయన హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జోడు ప్రదీప్-రాణి దంపతులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తూ ఉత్తమ భవిశ్యత్తును అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నతాశయాలతో ముందుకు పోవాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గణపురం ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్, గణప సముద్రం చైర్మన్ మునిగాల రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, బుద్దారం గ్రామ సర్పంచ్ గండ్ర ఆగమరావు, గాంధీ నగర్ సర్పంచ్ మాదం మమత సుధాకర్, లక్ష్మారెడ్డి పల్లె సర్పంచ్ ఒదు ల విజయ అశోక్ రెడ్డి, కౌన్సిలర్‌లు దాట్ల శ్రీనివాస్, సత్తన్న జిల్లా యువసేన అధ్యక్షులు పిప్పాల రాజేందర్, అర్బన్ అధ్యక్షులు నగునూరి రజనీకాంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబురావు, ఎంపీటీసీ కాలియా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌సలామ్ మృతిపట్ల పరామర్శ



**జఫర్‌గడ్, మే25 ప్రభాతవార్త :**
మండలకేంద్రానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ సలామ్ బుదవారం రాత్రి మృతిచెందడంతో మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వేర్వేరుగా పరామర్శించారు. ఈసందర్భంగా వారు ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి



**పాలకుర్తి, మే25 ప్రభాతవార్త :**
మండలంలోని గూడూరు గ్రామానికిచెందిన కుంట చెన్నయ్య దుక్కిటెద్దు గురువారం పిడుగుపాటుకు గురై మృతిచెందినట్లు బాధితుడు తెలిపారు. బాధితుని కథనం ప్రకారం గురువారం తెల్లవారుజామున చిరుజల్లులతోపాటు ఉరుములతో పిడుగుపాటుకు గురై ఎద్దు మృత్యువాత పడినట్లు తెలిపారు. దుక్కిటెద్దు విలువ రూ.60వేలు ఉంటుందని బాధిత రైతు చెన్నయ్య ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.




## సీఎం కేసిఆర్ పేదింటి పెళ్ళి కానుక కళ్యాణలక్ష్మీ

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్**



**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో పెళ్ళి జరిగిన ప్రతి పేద ఇంటికి ఎలాంటి తారతమ్య బేధాలు లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆడపల్లి కట్నంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా రూ.1,00,116లు సహాయం అందించి పేద ఇంట్లో అప్పుల బాధలు లేకుండా చేసే గొప్ప మంచి మనస్సు ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ కొనియాడారు. మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తహసిల్దార్ మంజుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను, శాసనసభ్యురాలు సీతక్కతో కలిసి పంపిణీ చేశారు. ఈ కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌తో పాటు స్థానిక జిల్లా పరిషత్ సభ్యురాలు రుద్రమదేవీ, మండల పరిషత్ అధ్యక్షురాలు బుర్ర రజిత, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాథమిక వ్యవసాయ బ్యాంకు డైరెక్టర్స్ మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాల్‌రావు, సర్పంచ్ అశోక్, స్థానిక మండల ప్రాదేశిక సభ్యురాలు జెంగిలి శ్రీలత, మండల పరిషత్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్**



**వెంకటాపూర్, మే 25, ప్రభాతవార్త :**
ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను నిలువు ద ో ఎ ి డ ి చేస్తున్నప ్పటికీ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. మండలంలోని కేశవాపూర్ గ్రామంలో పార్టీ కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. మహాజన్ సంపర్క్ లో భాగంగా మే 30 నుండి జూన్ 30 వరకు మండల స్థాయిలో శక్తి కేంద్రం, బూత్ స్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, ఇంచార్జీ శ్రీమంతుల రవీంద్రాచారి, భూక్య జవహర్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో బంగారు తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం కేసిఆర్ నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని వారన్నారు. కేసిఆర్ పాలనలో ఉద్యోగులు, నిరుద్యోగులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దేశంలో మోడీ 9 ఏళ్ల పాలనలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, నాయకులు సురేష్ కుమార్, శ్రీనివాస్, దేవేందర్, నూనె రాజు, సాంబయ్య గౌడ్ శ్రీధర్, రమేష్, ఓదెలు, పచ్చిమట్ల తిరుపతి, రంజిత్ కుమార్, పైడాకుల మల్లేశ్, సుమన్ రావు, మేకల

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# రైతును రాజు చేయడమే కేసిఆర్ లక్ష్యం

**కరెంట్ గోస లేదు**

**ఎరువుల బాధ లేదు**

**రైతులకు అండగా**

**నిలుస్తున్న ప్రభుత్వం**



భూపాలపల్లిరూరల్, మే25, ప్రభాతవార్త

పోరాడి సాధించిన తెలంగాణలో వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రభుత్వం పథకాలను అమలు చేస్తూ రైతును రాజుగా నిలబెట్టిన ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని కొంపల్లి, గుడాడుపల్లి, గొర్లవీడు, నేరేడుపల్లి, వజినపల్లి గ్రామాల్లో గత సంవత్సరం కురిసిన వర్షాలతో దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న రైతులకు పంట నష్టపరిహారం చెక్‌లను పంపిణీ చేశారు. భూపాలపల్లి మండలంలో 1863 మంది రైతులకు రూ. 8903250 చెక్‌లను పంపిణీ చేశారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంట సాయం కింద ఎకరానికి రూ. 10 వేలను అందజేయటం జరుగుతుందని, రైతులు ఏ కారణంతో మరణిస్తే రూ. 5 లక్షల భీమా కింద అందజేస్తుందని వెల్లడించారు. రైతుబంధు, రైతు భీమా పథకం దేశానికి ఆదర్శంగా నిలిచాయని, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు అమలు చేయాలని చూస్తున్నాయన్నారు. అనంతరం గుడాడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. కొంపల్లి, గొర్లవీడుకు చెందిన 11 మంది లబ్దిదారులకు చెక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభరఘుపతిరావు, ఎంపిపి మండల లావణ్యసాగర్‌రెడ్డి, డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, యూత్ అద్యక్షుడు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, మే25, ప్రభాతవార్త



సింగరేణిలో పనిచేస్తున్న మహిళా కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు స్వేత, నాయకురాలు ఈసం ఉమ డిమాండ్ చేశారు. సింగరేణి గనులు, డిపార్ట్‌మెంట్‌లలో గత కొంత కాలం నుండి మహిళ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నారని, వారికి వారు పనిచేసే ప్రదేశాల్లో సదూపాయాలను కల్పించటంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం ప్రతి రెండు మాసాలకోసారి యాజమాన్యం సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని సూచించారు.

## శానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలి

భూపాలపల్లి, మే25, ప్రభాతవార్త




శానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 30 వార్డులలో సీఎం కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 19, 30వ వార్డుల్లో శనివారం శానిటేషన్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శానిటేషన్ పనులపై ప్రత్యేక కార్యక్రమంను చేపట్టి పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. దోమల నివారణకు చర్యలు, సైడు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయటం, రోడ్లపై గల చెత్తచెదారంను తొలగించటం వంటి పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్‌లు మాడ కమలలక్ష్మారెడ్డి, కురిమిల్ల రజితశ్రీనివాస్, మాడ హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గునిగంటి సిరివల్లికి ఘన సన్మానం

టేకుమట్ల, మే 25, ప్రభాతవార్త

2023 ఏప్రిల్‌లో జరిగినటువంటి పదవ తరగతి ఫలితాల్లో 9.5 జిపిఎతో టేకుమట్ల మండల్ టాపర్‌గా వచ్చిన గునిగంటి సిరివల్లి టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి మట్లాడుతూ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాక్షించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు అభిరుచి ఉన్న రంగంలో ప్రోత్సహించి వారికి మంచి భవిష్యత్తు అందజేయాలని తల్లిదండ్రులకు సూచించారు. మండల టాపర్ రావడానికి ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి చదువు మధుర మహేందర్‌రెడ్డి పందుగ శ్రీనివాస్ ఉడామారి మహేష్, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## ఇకపై ఫోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవలు

భూపాలపల్లి, మే25, ప్రభాతవార్త



భూపాలపల్లి ఫోస్ట్ ఆఫీస్‌లో ప్రజల సౌకర్యార్థం ఆధార్ నమోదు, నవీకరణ కోసం ప్రత్యేక సదూపాయం కల్పించినట్లు పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్యా విజయ్ వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్‌లో గురువారం ఆధార్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూక్యా విజయ్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవలు పొందటానికి భూపాలపల్లిలో అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. 5 సంవత్సరాలలోపు పిల్లల ఆధార్ నమోదు ఉచితం అని, తప్పనిసరిగా బయో మెట్రిక్ నమోదు చేయాలని , ఇతర బయో మెట్రిక్ నవీకరణకు రూ. 100 చెల్లించాలని, చిరునామా మార్పుకు రూ. 50, డాక్యుమెంట్ నవీకరణకు రూ. 50, ఆధార్‌కార్డు ప్రింట్‌కు రూ. 30 చెల్లించాలని సూచించారు. పోస్ట్ ఆఫీస్ ద్వారా మహిళల కొరకు మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పేరిట కొత్త పొదుపు పథకం అమలులో ఉందని, ఈ పథకంలో 1000 నుండి 2 లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం ఉందని, ఈ ఖాతా మీద 7.5 శాతం వడ్డీ లభిస్తుందని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ఖలీల్‌పాషా, సిబ్బంది మన్మోహన్ శర్మ, ఆధార్ కేంద్ర యూజర్ నాగరాజు పాల్గొన్నారు.

## సీఎం కప్పు విజేతలకు ఘన సన్మానం

టేకుమట్ల, మే 25, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీఎం కప్పు ఆటలు ఆడి విజయం సాధించిన విజేతలను ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. పంగిడిపల్లి గ్రామానికి చెందిన గణేష్ సిమ్మింగ్‌పూల్‌లో మొదటి విజేతగా అంకుషాపూర్ గ్రామానికి చెందిన శివ ప్రసాద్ 100 మీటర్లు ప్రథమ విజేతగా రామకృష్ణాపూర్ టి గ్రామానికి చెందిన అక్షిత లాంగ్ జంప్‌లో మొదటి విజేతగా అంకుశాపూర్ గ్రామానికి చెందిన అక్షిత్ రెండవ విజయతగా గెలుపొందినట్లు ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు. సీఎం కప్పు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటలలో టేకుమట్ల మండలం నుండి నాలుగురు విజేతలు సాధించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే సీఎం కప్ గేమ్స్‌లో కూడా మన మండలం నుండి విజయం సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఐలయ్య, ఎంపిటిసి సంగీ రవి, చంద్రకళ మొగిలి, సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి, నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, రాజేందర్, పందుగ శ్రీనివాస్, ఉడ్డమారి మహేష్, ఎంపిఓ సురేష్, ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఐసిడిఎస్‌సిడిపిఓ అవంతిక ఏపిఓ రమేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి సహకరించాలి

**-ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి**

టేకుమట్ల, మే 25, ప్రభాతవార్త




అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి సహకరించాలని ఎంపిపి రెడ్డిమల్లారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సురేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో వ్యవసాయ విద్య వైద్యం పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, పశుసంవర్ధశాఖ, ఐకెపి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఐసిడిఎస్ పౌర సరపరాల శాఖ మత్స్యశాఖ ట్రాన్స్‌కో లాంటి పలు శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గౌరహాజరైన శాఖల అధికారులపై జిల్లా అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మట్లాడుతూ వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్ శాఖ అధికారులు అ ప్రమత్తంగా ఉండి నిరంతరం విద్యుత్ సరఫరాలను అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరిశుధ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని కోరారు. జూన్ 2 నుండి 21 వరకు జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దిగ్విజయంగా అమలు చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కోసం అంకితభావంతో పని చేయాలని ఉన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఎంపిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మామునూర్ ప్రభాతవార్త మే 25:

ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట లోని కేదాసి లక్ష్మీనారాయణ, చెట్ల వాడకు చెందిన చిట్ల నిఖిల్ పటేల్ ఇటీవలే మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాలను గురువారం రోజున తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి నివాసానికి వెళ్లి మృతుల చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ చైర్మెన్ కేడల జనార్దన్, డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్, ముఖ్య నాయకులు ఉన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



మహబూబాబాద్, మే25, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఇమ్మానుయేల్ అధ్యక్షతన గురువారం జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొని 87మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు 24గంటల కరెంట్, రైతుభీమా, రైతుబంధు తదితర అనేక సంక్షేమ పథకాలు సిఎం కేసీఆర్ ప్రశేపెట్టాడని అవి నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అతికొద్ది రోజుల్లో గిరిజనుల పోడుభూములకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వారి బ్యాంకు ఖాతాలో నేరుగా రైతుబంధు పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఐకెపి సెంటర్‌లో ఉన్న ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని రైతులు సంయమనాన్ని పాటించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధికై రూ.20లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. సిఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా, కుల,మతాలకు అతీతంగా ప్రతి ఇంటికి ఎదో ఒక విధంగా లబ్ధిచేకూరుస్తున్నారని అన్నారు. గతం 75ఏళ్లలో ఏ పాలకులు చేయని అభివృద్ధి పనులు సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలో చేసి చూపించారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా మనందరం ఉండాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆడపిల్లల పెళ్లిలకు సిఎం కేసీఆర్ మేనమామగా, అన్నగా వారికి ఆర్థికంగా తొడవుతున్నారన్నారు. ఒకప్పుడు ఆడపిల్లలు పుడితేనే ఆందోళన చెందేవారని ఈ రోజుల్లో అలా లేదని ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావిస్తున్నారన్నారు. అదేవిధంగా కుటుంబ ఆస్థిలో స్త్రీ,పురుషులిద్దరు మన కడుపున పుట్టినవారే కాబట్టి ఇద్దరికి సమాన ఆస్థి ఇవ్వాలని అన్నారు. సిఎం కేసీఆర్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని, పనిచేసే ప్రభుత్వం వెనుక ప్రజలు ఉండి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, వార్డుకౌన్సిలర్లు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

–కాగా ప్రభుత్వ ఉద్యోగి అయిన తహశీల్దారు ఇమ్మానుయేల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మానుకోట అభివృద్ధి ప్రధాత అని సంబోదించడంతో స్థానికులంతా అవాక్కయారు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అనుకూలంగా మాట్లాడడం ఎంటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి



మహబూబాబాద్, మే25, ప్రభాతవార్త

బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెట రాజమౌళి అధ్యక్షతన మతోన్మాద ప్రభావం కార్మిక వర్గ ఐక్యతనే అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో సంఘం జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌తో కలసి పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, ప్రభుత్వరంగ ఆస్థులను కార్పోరేట్ శక్తులకు అమ్మడం, ఎల్ఐసి, బ్యాంకింగ్ తదితర ఆర్థిక సంస్థలను బలహీనపరుచడం లాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో కార్మికుల ఐక్యతను పక్కదారి పట్టించేందుకు మతోన్మాద శక్తులను రెచ్చగోడుతున్నారని విమర్శించారు. మే 30న సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని మండలాల్లో జెండాలు ఆవిష్కరించి నిర్వహిస్తున్నామని కార్మికవర్గం అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సెమినార్‌లో కుమ్మరికుంట్ల నాగన్న, సరోజ, మల్లయ్య, శ్రీనివాస్, దుర్గారావు, సుధాకర్, ఝాన్సీ, కృష్ణవేణి, స్నేహబిందు, కళావతి, బత్తుల వెంకన్న, ఆజాద్, బాలు, శ్రీను

## ఐకెపి వివోఏలను చర్చలకు పిలవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, , ప్రభాతవార్త



గత 38రోజులుగా ఎండలో ఐకెపి వివోఏలు సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని వెంటనే వారిని చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద సెంటర్‌లో దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 17వేల మంది సమ్మె చేస్తుంటే ప్రభుత్వంలో చలనం లేదని ఇది అత్యంత బాధాకరం అన్నారు. వారికి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, మల్లయ్య, సరోజ, సుధాకర్, దుర్గారావు, శ్రునివాస్, వెంకన్న, హేమ, సేవ్య, బిందు, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతన్నల అవస్థలు



కరవి, మే25, ప్రభాతవార్త

ఒక వైపు రుతుపవనాలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఎం చేయాలో తెలియక దిక్కుతోచనిస్థితిలో ఉన్నామని రైతులు వెంకట్‌రెడ్డి, బుడమ వీరన్న పలువురు గ్రామ రైతులు వాపోయారు. అధికారులు లారీలను సమకూర్చకపోవడంతో తామే ట్రాక్టర్‌లను సమకూర్చుకొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పొటోలకు ఫోజులిచ్చిన నాయకులకు రైతుల గోస కనిపించడంలేదా అని వారు ప్రశ్నిస్తున్నారు. రైతు కష్టకాలంలో మండల, గ్రామ నాయకులు, సోసైటి, రైతుసమితి నాయకులు ఇప్పుడు ఎటుపోయారని రైతులు వాపోతున్నారు. మరోవైపు గ్రామ బొడ్రాయి పునప్రతిష్ట కార్యక్రమం సమీపిస్తున్నందున అటు వేడుకలో పాల్గొనాలా వరి కుప్పల మద్య జీవించాలా అంటూ రైతులు ధ్వజమెత్తారు. కొనుగోలు ప్రారంభ సమయంలో ప్రతి గింజా కోంటామని, రైతులను అధికారులుమోసం చేయెద్దని ప్రగల్భాలు పలికిన నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం చోరువ తీసుకొని ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లర్లకు రవాణా చేపించాలని వారు కోరుతున్నారు.

## సిఎంకప్ క్రీడల్లో కురవి క్రీడాకారుల ప్రతిభ

కురవి, మే25, ప్రభాతవార్త



సిఎం కప్ టోర్నమెంట్‌లో భాగంగా ఈ నెల 22,23,24తేదీల్లో జరిగిన జిల్లాస్థాయి క్రీడల్లో కురవి మండల క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి మహిళావిభాగంలో కబడ్డి జట్టుకు ద్వితీయస్థానం, అథ్లెటిక్స్ విభాగంలో 100మీటర్‌ల మహిళా విభాగంలో బి.లక్ష్మిప్రసన్న ద్వితీయస్థానం, 400మీటర్ల విభాగంలో ఎం.రవళి తృతీయస్థానం కేవసం చేసుకున్నారు. స్విమ్మింగ్ మహిళా విభాగంలో బి.తేజస్విని మొదటిస్థానం, బి.కావేరి గోల్డ్‌మెడల్ కైవసం చేసుకుంది. జిమ్నాస్టిక్ విభాగంలో బి.ప్రత్యూష గోల్డ్‌మెడల్ సాదించగా రేజ్లింగ్ పురుషల విభాగంలో ఎ.వినోద్ గోల్డ్‌మెడల్ సాదించాడు. ఈ సందర్భంగా శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, కలెక్టర్, ఎస్పి, ఎమ్మెల్యేలు క్రీడాకారులను అభినందించారు. కురవి ఎంపిపి గుగులోతు పద్మావతి రవినాయక్ క్రీడాకారులను అభినందించి చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పివో గంగభవాని, ఎంపిడివో సరస్వతి, ఇంచార్జ్ ఎమ్మార్వో రఫి, పిడి జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కల్తీ విత్తనాలతో జాగ్రత్త పడాలి



మహబూబాబాద్ రూరల్, మే25, ప్రభాతవార్త

వచ్చే వానాకాల సమయంలో రైతులు కల్తీవిత్తనాలపై జాగ్రత్తపడాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.లక్ష్మినారాయణ అన్నారు. గురువారం మండలంలోని పర్వతగిరి గ్రామ శివారు బురుగుకుంట తండాలో రైతులకు కల్తీవిత్తనాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సమీపిస్తుందని రైతులు అపరిచిత వ్యక్తులు గ్రామాలల్లో తిరుగుతూ అనుమతుల్లేని మిర్చి విత్తనాలను రైతులకు అమ్ముతున్నారని తెలిసి రైతులను జాగ్రత్తపడాలని కోరారు. అనుమతిలేని విత్తనాలను, లైసెన్స్ లేని అపరిచిత వ్యక్తుల నుండి కొనుగోలుచేసి మోసపోవద్దని తెలిపారు. నకిలీ విత్తనాలు రైతులకు అమ్మినవారిపై పిడియాక్టు నమోదు చేస్తామని తెలిపారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే బిల్లులతో కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎల్.తిరుపతిరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

మరిపెడ, మే25, ప్రభాతవార్త



వేసవికాలం దృష్ట్యా పాఠశాలలకు సెలువులు ఉన్నందున పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎండవేడి నుండి సేద తీరడానికి సరదా కోసం తోటి స్నేహితులతో కలసి సమీపంలోని చెరువులు, కుంటలు, బావుల వద్దకు ఈతకు వెళ్లకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈత సరదా కోసం వెళ్లిన పిల్లలకు నీటి లోతు తెలియక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. గతంలో ఈతకు వెళ్లి ఎంతోమంది పిల్లలు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. పిల్లలకు ద్విచక్ర వాహనాలు కూడా ఇవ్వద్దన్నారు. పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు పిల్లలకు మేధాశక్తికి ఉపయోగపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో కాలక్షేపం అయ్యేలా చూడాలని తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## టిడిపి పదవుల నియామకాల్లో గందరగోళం

మహబూబాబాద్, మే25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కమిటీలో భాగంగా గురువారం హైద్రాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీని నియమించారు. కాగా మహబూబాబాద్ జిల్లాలోని పార్టీకోసం పనిచేసే కొంతమంది నాయకులకు సమాచారం ఇవ్వకుండా ఇతరులకు పదవులు ఇవ్వడం ఎంటని జిల్లా టిడిపి పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం చుట్టూ తిరిగితే పదవులు అవే వస్తాయని అన్నారు. గతంలో పార్లమెంట్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. మళ్లీ దొంగలకే పదవులు వస్తాయని చెప్పగా మళ్లీ అదే తతంగం జరిగిందని టిడిపి పార్టీ నాయకులు ఆరోపిస్తూన్నారు. దీంతో ఈ నియామకంపై నాయకులు పూర్తి అసంతృప్తితో ఉన్నారు.

## 29న కౌన్సిల్ సమావేశం

మహబూబాబాద్, మే25, ప్రభాతవార్త

ఈ నెల 29న ఉదయం 10.30గంటలకు కౌన్సిల్ యొక్క సాధారణ సమావేశం పురపాలక సంఘం కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రామ్మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. సభ్యులందరు ఇట్టి సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

# మంత్రి సహకారంతో మండల అభివృద్ధికి కృషి

తొర్రూరు రూరల్, మే 25, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో తొర్రూరు పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు రామసహాయం కిషోర్‌రెడ్డి అన్నారు. గురువారం కిషోర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నలుగురి రామలింగం, నాయకులు పాపిరెడ్డి, నలమాస సంపత్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు తూర్పాటి సంగీతరవి, పేర్ల యమునాజంపన్న, నర్కుటి గజానంద్‌ల సహకారంతో సేవాకార్యక్రమాలు, అన్న దానాలు చేశారు. అంతకుముందు పాటిమీది ఆలయంలో పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రమంత్రి దయాకర్‌రావు దూరదృష్టితో పల్లెలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయన్నారు. పట్టణంలో అన్ని మౌళిక సౌకర్యాలు సమకూరుతున్నాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో నిరాధరణకు గురైన తొర్రూరు పట్టణంలో మంత్రి కోట్ల నిధులు వెచ్చించి అనేక సౌకర్యాలు సమకూర్చారన్నారు. అనంతరం ఎంబిసి సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతికుమార్ కిషోర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ఫొటోతో ముద్రించిన టిషర్ట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తహశీల్దారు నాగేంద్రప్రసాద్, కమీషనర్ సింగారపు కుమార్, వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, దొంగరి శంకర్, సురేష్, వీరారెడ్డి, శ్రీనివాస్, నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు మహర్ధశ

దంతాలపల్లి, మే25, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కేసీఆర్ హాయంలోనే తండాలు, గ్రామాలకు మహర్ధశ పట్టుకుందని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని బీరిశెట్టిగూడెం, వాల్యతండా, దాట్ల గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామపంచాయతీలు కావాలని పలుమార్లు విన్నవించగా వెంటనే తెలంగాణలో తండాలను గుర్తించి 11తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 74తండాలను గ్రామపంచాయతీలుగా చేశామన్నారు. దీంతో తండాలకు ప్రత్యేక నిధులు రావడంతో అభివృద్ధిపథంలో పయనిస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడితే ప్రతి కుంటుంబానికి ఎదే విధంగా లబ్ధి చేకూరేవిధంగా చూస్తామన్నారు. బస్సు సౌకర్యం లేని తండాలకు డిపో మేనేజర్‌లతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్‌సంపెట రాము, ఎంపిపి ఓలాద్రి ఉమామల్లారెడ్డి, గౌతమ్‌రెడ్డి, ఎంపిడివో విజయలక్ష్మి, దాట్ల సర్పంచ్ కొమ్మినేని రవీందర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా దాట్లలో కోపరేటివ్ బ్యాంకు చేర్మన్ సంపెట రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు.

## రైతువ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించండి

తొర్రూరు రూరల్, మే25, ప్రభాతవార్త



ఇటీవల కురిసన వడగాండ్ల వర్షానికి పంటనష్టపోయిన రైతులకు రెండు నెలలు పూర్తి అయినా నేటివరకు నష్టపరిహారం అందలేదని ఇలాంటి రైతువ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని బిజెపి మహబూబాబాద్‌జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంట నష్టపోయిన రైతులకు రాష్ట్రప్రభుత్వం పరిహారం కింద రూ.25నుండి 50వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రాష్ట్రప్రభుత్వానికి తొత్తులుగా మారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఫసల్‌భీమా కింద రైతులకు భీమా చేయించకుండా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రూ.10వేలు తరుగు కమిషన్‌గా మిల్లర్‌లు అనధికారికంగా వసూలు చేస్తున్నారని సంబందిత మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు పంట నష్టపరిహారం అంచనా వేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పి సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్, పూసల శ్రీమాన్, రంగు రాము, రాజ్‌కుమార్, సరేష్, పైండ్ల రాజేష్, సుధాకర్, నవీన్, సంతోష్, విజయ్‌కుమార్, శివకుమార్, సరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు రూరల్, మే25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సంబందిత వినతిపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని సర్పంచ్‌లు లేదా గ్రామ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. జివో నెంబర్ 60ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాధభీమా కల్పించి 8గంటల పనిని అమలు చేయాలన్నారు. సిబ్బంది అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రగ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఎసిగా ఏర్పడి దశలవారి ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగా జరిగే ఆందోళన కార్యక్రమంలో సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని పాడ్యాబి, గుండాల సోమనర్సయ్య, కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ యాకయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోస ప్రభుత్వానికి తగులుతుంది : కాంగ్రేస్

నెల్లికుదురు, మే 25, ప్రభాతవార్త



వరి, మొక్క జొన్నలు ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని చెప్పి, కొనుగోలు కేంద్రాన్ని రైతులు తెచ్చిన వరి, మొక్క జొన్నలను తేమ, తరుగు పేరుతో కాంటాలు కావడం లేదని, ఒకవేళ కాంటలైన తరలింపు లేకపోవడంతో రైతు గోస పడ్తున్నారని, రైతుల గోస ప్రభుత్వాని తగిలి రానున్న రోజుల్లో కేసిఆర్ కనుమరుగు కావడం తప్పదని మండల కాంగ్రేస్ మైనార్టీ అధ్యక్షులు గౌస్ పాష అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...గత నెలరోజుల క్రితం కురిసిన ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతుల పంటనష్ట పరిహారం కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమై, రైతులకు పంటనష్ట పరిహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఆకాల వర్షాలు, గాలివాన బీభత్సవాలకు పంటలు నష్టపోయిన రైతులను పరిహారం అందించి ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పి నెలలు గుడుస్తున్నా ఇంతవరకు ఏఒక్క రైతుకు ఇవ్వలేదన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైన పరిహారం అందించాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# తొర్రూరు వార్త

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలి

నెల్లికుదురు, మే 25, ప్రభాతవార్త



ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కామ్రేడ్ ఇరుగు అనీల్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని 4వ వార్డులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేటి నుండి జూన్ 23 వరకు ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలిద్దామని తెలిపే ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఇరుగు అనీల్ మాట్లాడుతూ....ప్లాస్టిక్‌ను వాడటం వలన లేనిరోగాలను కొని తెచ్చుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించి భూమిలో ఇంకిపోయే బ్యాగులను వాడటం మంచిదన్నారు. హోటల్స్ లో వాడే పేపర్ గ్లాసుల వలన క్యాన్సర్ వచ్చే ప్రమాధం ఉందని హోటల్స్ లో పేపర్ గ్లాసులను నిషేదించాలన్నారు. ప్లాస్టిక్‌ను పారద్రోలటానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ గుండెపాక నర్సయ్య, ఇరుగు వీరయ్య, అంగన్‌వాడీ టీచర్ మైభా, ఎఫ్ఏ గుండెపాక నరేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పేద రైతులకు లేగదూడెల పంపిణీ

-మహేష్ అగర్వాల్

నెల్లికుదురు(పెద్దవంగర), మే 25, ప్రభాతవార్త



పేద రైతులను ఆదుకునేందుకు ఉచితంగా లేగదూడెలను పంపిణీ చేస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. గురువారం మహేశ్వరీ గోశాల ఆధ్వర్యంలో మండలంలోని అవుతాపురం గ్రామంలోని నిరుపేద రైతులు 10మందికి ఇరువై లేగ దూడెలను మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులు తాము ఇచ్చిన లేగదూడెలతో వ్యవసాయంలో తోడుగ నిలుస్తున్నామని, దీనిద్వార పేద రైతులు సంతోషంగా ఉండటం తాము చూస్తున్నామన్నారు. ఒకవేళ పశువులకు పశుగ్రాసం లేనట్లైయితే గోశాలద్వార ఉచితంగా పశుగ్రాసాన్ని అందించటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎండాకాలం ఐనందున అక్కడక్కడ పశువులకు నీటితొట్టెల ఏర్పాటుకు తాము ముందుకోస్తున్నామని, సర్పంచ్‌లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కొద్ది రోజుల్లో బక్రీద్ పండుగ ఉన్నందున పశుసందను అక్రమంగా తరలిస్తే సమాచారం ఇవ్వాలని ప్రోత్సహం ఉంటుందని తెలిపారు. ప్రజలు పశువులను కాపాడుకునేందుకై 1962 అంబులెన్సును ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్ అఫీసు సూఫరిన్‌డెంట్ దుర్గం రోజా, అవుతాపురం సర్పంచ్ మంజుల సుధాకర్, గోశాల ప్రతినిధి కిరణ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 5 క్వింటాళ్ల బియ్యం అందజేత

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

దీక్ష భూమి నాగపూర్ వారి ఆధ్వర్యంలో నడిచే బౌద్ధ శిక్షణ కేంద్రానికి 5 క్వింటాళ్ల బియ్యాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తరపున గురువారం కౌటాల ఎంపిపి విశ్వనాథ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీవీ ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ సునిల్ నాగ్‌పూర్‌లోని దీక్ష భూమి కేంద్రాన్ని సందర్శించి ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు.

## 29న అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ



**ములుగు, మే 25, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని మహ్మద్ గౌస్ పల్లి గ్రామ సమీపంలో సహ్యాద్రి స్టోన్ క్రషర్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజేయ స్వామి విగ్రహం ఈ నెల 29 సోమవారం రోజున ఉదయం 8 గంటల 40 నిమిషాలకు ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే అదే రోజు మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు మహా అన్నదానం కార్యక్రమం జరుపబడునని వారు పేర్కొన్నారు. భక్తులందరు సకాలంలో విచ్చేసి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## మృతుల కుటుంబాలకు సీతక్క పరామర్శ



**వెంకటాపూర్, మే 25, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన కొడారి పర్వతాలు, దేవ నందుల లక్ష్మిలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఆమె వెంట ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. కబీర్, నాయకులు పచ్చిమట్ల రాంబాబు, తోట భ ద్రయ్య, ప్రభాకర్ రెడ్డి, గంద్ర బాబురావు, బిక్షపతి, ఏళ్లస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సీతక్క



**గణపురం, మే 25, ప్రభాతవార్త :**

గణపురం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ జోడు ప్రదీప్-రాణిల కుమార్తెలు జోడు లాలిత్య, జోడు రిషికల నూతన వస్త్ర పుష్పలంకరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా నాయకులు చింతనిప్పుల బిక్షపతి, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

నేడు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ అండ్ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్, ములుగు జెడ్పి చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్‌తో కలిసి మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

## ఓడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**ఏటూర్‌నాగారం, మే 25, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఓడ వాడలో ఓడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం కుల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓడ బలిజ సంఘం రాష్ట్ర కోశాధికారి ధార పోషాలు పాల్గొని మాట్లాడుతూ సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పధకాలపై అవగాహన కలిగి సధ్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్ల అరుణ, రాందాసు సత్యనారాయణ, అంగాల వీరన్న, కోట తిరుపతమ్మ, నర్సిం హులు, సాంబశివరావు, రమణయ్య, ఆంజనేయులు, హరికృష్ణ, నాగేశ్వరరావు, ముక్తేష్, మహేష్, సత్యం, చందు, వెంకటేష్, నర్స మ్మ, సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## గాలి వాన భీభత్సానికి ఎద్దు మృతి

**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 25:**

హసన్‌పర్తి మండలం యాదవ నగర్‌కు చెందిన స్థానిక రైతు సాయిని సోమయ్య యొక్క వ్యవసాయ ఎద్దుపై చెట్టు పడటం వలన అక్కడికక్కడే ఎద్దు మృతిచెందడం జరిగింది. సోమయ్య పరమార్శించి వారి వ్యవసాయానికి ఆదారమైన ఎద్దు చనిపోవడం వలన సోమయ్య కు ప్రభుత్వం నష్టంపరిహారం అందించి ఆదుకో వాలని ప్రభుత్వం అధికారుని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ కోరారు. వీరివెంట మారపెల్లి రాంచంద్రా రెడ్డి, అంజయ్య, రామరాజు, రఘుపతి తదితరులు ఉన్నారు.

## ప్రఖ్యాత సాహితీ వేత్త అంపశయ్య నవీన్ ను పరామర్శించిన ప్రముఖులు

**వరంగల్ ప్రభాతవార్త మే 25:**

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, విఖ్యాత సాహితీవేత్త డాక్టర్ అంపశయ్య నవీన్‌ను గురువారం ఎక్సైజ్ కాలనీలోని తన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఇటీవలి కాలంలో ఆయన సహ ధర్మచారిని పరమపదించిన సందర్భాన్ని పురస్కరించుకొని వారు పరామర్శిస్తూ మనోధైర్యంగా ఉండాలని కోరారు. ఆమెతోనే తన 60 ఏళ్ల అనుబంధాన్ని ఆయన సందర్శించిన వారితో పంచుకున్నారు. పరామర్శించిన వారిలో ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ గ్రామ నివాసి తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపగాని రవీందర్, సాహిత్య విజ్ఞాన ప్రతిభా వేదిక సాహిత్య ప్రధాన కార్యదర్శి ఎర్ర విజయ్ కుమార్, ప్రముఖ కళాకారులు మేకల సూరయ్య, సాహితీ మిత్రులు, ఉపాధ్యయులు ఇల్లందల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగేదిలేదు

**గార్ల, మే25 ప్రభాతవార్త:**

సమస్యలను పరిష్కరించాలని విఓఏలు గత39రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్లను పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మె ఆపేదిలేదని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం సిఐటియు ఆద్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరవదిక సమ్మె గురువారం 39రోజులకు చేరుకుంది. ప్రభుత్వం మొండివేఖరి మార్చుకోవాలని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రేస్ మండల అద్యక్షులు ధనియాకుల రామారావు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు కనీసవేతనం 26వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపుకార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతుకూలీ సంఘం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. సంఘం జిల్లా కన్వినర్ చింతమౌనిక, మండల నాయకులు బి,ఉమా, మోడెం వినోద, తాళ్ళూరి కల్పన, అరుణ, వీరలక్ష్మీ, చంద్రకళ, జ్యోతి, శారధ, సరోజ, శ్రీజ, లత, విజయ, సునిత, మాలతి, సురేష్, విజయ్‌కుమార్, మనోహర్, సైదులు, తదితరులున్నారు.

## పాము కాటుతో వార్డు సభ్యుడు మృతి

**గూడూరు, మే 25, ప్రభాతవార్త**



మండలంలోని గుండెంగ శివారు సూర్యతండాకు చెందిన వార్డు సభ్యుడు భూక్య శంకర్ (42) పాముకాటుకు గురై మృతి చెందినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. ఈనెల 24న సాయంత్రం శంకర్ తన పొలం వద్దకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని విష పురుగు కాటుకు గురయ్యాడని, ఇంటికి తిరిగొచ్చిన శంకర్ ఒక్కసారిగా అస్వస్థతకు గురి కావడంతో తొలుత గూడూరు సిహెచ్‌సికి ఆ తర్వాత మెరుగైన వైద్యం కొరకు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అదే రాత్రి మృతి చెందాడని తెలిపారు. మృతుడు శంకర్ గుండెంగ గ్రామపంచాయతి పదవ వార్డు సభ్యుడుగా కొనసాగుతున్నాడు. ఆయన మృతితో తండాలో విశాదం అలుముకుంది. కాగా అతని భార్య విజయ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

## రైతాంగానికి నష్టపరిహారం చెల్లించండి

**కేసముద్రం, మే 25, ప్రభాతవార్త**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాలకు సిద్దమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ముందుగా అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతంగానికి పరిహారం చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి శేఖర్ డిమాండ్ చేసారు. ప్రజల సొమ్ముతో ఉత్స వాలు నిర్వహించేందుకు ఆరాట పడుతున్న పాలకులు నష్టపోయిన రైతుల గురించి ఆలోచించాలన్నారు. పరిహారం చెల్లించేందుకు నెల రోజుల క్రితమే సిఎం ప్రకటించినప్పటికీ అది నేటి వరకు అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. కొనుగోలు కేం ద్రాల్లో ధాన్యం రాశులుగా పోసి నెలలు గుడుస్తున్నా, వర్షాలకు తుడుస్తున్నా ఖాళీ బస్తాలు లేవని కొన్ని రోజులు, లారీలు దొరకడం లేదని కొన్ని రోజులు రైతులను అరిగోస పెడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు చేయని మిల్లర్ల అంతు చూస్తామని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులు ఇప్పటి వరకు ఎంతమంది మిల్లర్లపై చర్యలు తీసుకున్నారో వెల్లడించాలన్నారు. ధాన్యం తరుగు తీయవద్దని పై మాటలకే చెపుతున్నారు తప్ప అది అమలు కావడం లేదని, క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తే ఈ వ్యవహారం బట్టబయలవుతుందని అన్నారు. జూన్ 2లోగా నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఆసరా పెన్షన్లు సకాలంలో అందించాలని డిమాండ్ చేసారు.

## అర్హులందరికీ హక్కు పత్రాలివ్వాలి

**కేసముద్రం, మే 25, ప్రభాతవార్త**

అర్హులైన పోడు రైతులందరికీ హకు ్క పత్రాలు జారీ చేయాలని హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. అటవీ హక్కుల చట్టానికి లోబడి సాగు చేసుకుంటున్న రైతులందరినీ ప్రభుత్వం గుర్తించాలన్నారు. సిఎం కెసిఆర్ రైతుల మెప్పు పొందడం కోసం ఆబ్ కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో దేశ రాజకీయాల్లోకి వెళ్లే ముందు స్వరాష్ట్రంలో ఎన్నో యేళ్లుగా అటవీ భూములను సాగు చేసుకుంటూ జీవిసుతన్న గిరిజన ఆదివాసీ రైతుల క్షేమం గురించి ఆలోచించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కులాల ప్రాతిపదికన ఓటు బ్యాంకు రాజకీయాలు నడుస్తున్నాయని ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కొన్ని గిరిజన తెగలు ప్రస్తుతం ప్రభుత ్వ సంక్షేమ ఫలాలు పొందడంలో ముందున్నాయని, అడవితల్లినే నమ్ముకొని పోడు వ్యవసాయం చేసుకొని ఆధునిక నాగరికతకు దూరంగా ఉంటున్న ఆదివాసీ గిరిజనులు ఆ ఫలాలు పొందలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ంలో యేళ్ళుతరబడిగా పోడు భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన ఆదివాసీ గిరిజనులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు.

## ఎస్టీ జాబితాలో కలిపే అసెంబ్లీ తీర్మాణం రద్దుచేయాలి

**ములుగు, మే 25, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలిపే అసెంబ్లీ తీర్మాణం రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ ఎమ్మెల్యేల కార్యాలయాల ముట్టడిలో భాగంగా గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క క్యాంప్ కార్యాలయాన్ని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ముట్ట డించారు. అసెంబ్లీ తీర్మాణం రద్దు చేయాలనే డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని సీతక్కకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, ఉపాధ్యక్షులు కబ్బాక శ్రవణ్, మాన్యసీమ నాయకులు గొప్ప వీరయ్య, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ, ముద్దబోయిన రవి, మల్లెల రాం, రామారావు, సురేష్, సర్వేష్, బాలరాజు, శ్రవణ్, విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 1200 మంది చేనేత కార్మికులకు 5 లక్షల బీమా బాండ్లు అందజేత



### అండగా ఉంటా అధైర్యపడకండి
### తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ 22వ డివిజన్ చెందిన పలు కుటుంబాలను గురువారం పరామర్శించి వారికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించిన తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన తాళ్లపెల్లి పూర్ణచందర్ కుమారుడు చందు ఇటీవల మృతిచెందగా ఎమ్మెల్యే నరేందర్ వారి నివాసానికి వెళ్లి చందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే జన్ను ప్రసాద్ కుమారులు ఆవిష్ అభిషేక్‌లు ప్రమాదవశాత్తు ఇటీవలే మృతిచెందగా ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఇందులో భాగంగానే మంత్రి కేటిఆర్ చొరవతో చేనేత కార్మికులకు వారి భద్రతకు సంబందించిన ఐదు లక్షల నేతన్న బీమా బాండ్లను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, సురేష్‌జోషి, గుండేటి నరేందర్, బాలిన సురేష్, భోగి సురేష్, డివిజన్ అధ్యక్షులు కంచర్ల శివ, ఫక్రోద్దిన్, సోల రాజు, ప్రమోద్, మొగిళి, తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యేతో పాటు డివిజన్ ఇంచార్జి మావురపు గీత విజయ్‌భాస్కర్‌రెడ్డి, 23వ డివిజన్ ఇంచార్జి యెలెగం సత్యనారాయణ, ఆడెపు రవీందర్, యెలుగం శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, పద్మశాలి సంఘం ప్రతినిధులు డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, కార్పొరేటర్ సురేష్ జోషి, డివిజన్ అధ్యక్షులు కంచర్ల శివ, ఫక్రోద్దిన్, సోల రాజు, నంబి మురళి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన అన్నదాత

(మొదటి పేజీ తరువాయి..)

ఇలా చెప్పుకుంటూ పోతే మహబూబాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తూనే ఉన్నారు. ఇది ఇలా ఉండగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటా పెట్టే సమయంలో తరుగు తీయడమే కాకుండా మిల్లుకు ధాన్యం లోడు లారీలో తరలించే సమయంలో హామాలీలు బస్తాకు రెండు రూపాయల చొప్పున ఇస్తేనే లోడు దింపుతామంటూ రైతుకు తెలుపగా అందుకు రైతు వద్ద ఆర్థిక స్థోమత లేకున్నా అప్పులు తెచ్చి లోడును త్వరితగతిన దింపించుకోవడం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా రైతునే మోసం చేస్తున్నారు తప్పా ఎవరు కూడా మోసపోవడంలేదని, పాలకులు, అధికారులు రైతే దేశానికి అన్నంపెట్టే మహరాజు అని చెప్పే మాటలకు పాలించే విధానానికి తేడా ఉందని ఇలాంటి సమయంలో రైతులను మోసం చేయకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సకాలంలో లారీలను పంపించి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఈ నెల చివరికల్లా రుతుపవనాలు వచ్చే ప్రమాదం ఉందని ఏ సమయంలోనైనా వర్షాలు రావోచ్చని ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు రైతుకు అన్యాయం జరుగకుండా ధాన్యాన్ని తరలించాలని రైతులు కోరుతున్నారు. అయితే బుధవారం మండలంలోని అమనగల్, కంబాలపల్లితో పాటు మరికొన్ని గ్రామాలల్లో రైతులు ధాన్యం సకాలంలో కొనుగోలు కేంద్రాల నుండి తరలించకపోవడం, రైతులను మోసాలు చేస్తున్నారని ఆవేదనతో మహబూబాబాద్ తొర్రూరు, నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారిపై రైతులు ఆందోళన చేపట్టారు. దీంతో అధికారులు అక్కడకు చేరుకొని ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం మండల వైస్ ఎంపిపి ఎల్దిమల్లయ్యగౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలు ఒక రకంగా ఉంటే అధికారులు విధానాలు మరో రకంగా ఉన్నాయని ఇలాంటి సమయంలో రైతులు మోసపోతున్నారని ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.





## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి
### అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్





**రఘునాథపల్లి, మే25 ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఆదేశించారు. గురువారం రఘునాథపల్లి మండలం నిడిగొండ గోదాంను తనిఖీ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోళ్లను వేగంగా చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకు తరలించాలని అన్నారు. రవాణా చేయుటకు వాహనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కొన్నిచోట్ల సబ్‌సెంటర్ల వారీగా రవాణా ఆలసనయం అవుతున్న నేపథ్యంలో అధికంగా వాహనాలను కేటాయించామని తెలియచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిరంతరం జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని సబ్‌సెంటర్ల వారీగా రోజువారి నివేదిక ద్వారా రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. డీఆర్‌డీఏ ఐకేపీ, డీసీవో, సివిల్‌సప్లయ్ వ్యవసాయ, తహసీల్దార్ మండల ప్రత్యేకాధికారులు సమన్వయంతో పనిచేస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసి గోదాములకు తరలిస్తున్నారని అన్నారు. సమావేశంఛ డీసీఓ కిరణ్‌కుమార్, డీఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, రఘునాథపల్లి తహసీల్దార్ అన్వర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సాయి అశ్రిత్ కు అభినందనల వెల్లువ
### ఘనంగా సన్మానించిన టిజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు



**వరంగల్ ప్రభాతవార్త మే 25:**
ఆల్ ఇండియా యు.పీ.ఎస్.సి.పరీక్షలో హనుమకొండ జిల్లా నండి నలభైవ ర్యాంకు సాదించిన అమర్ తనయుడు సాయి అశ్రిత్‌కు ప్రముఖుల నుండి అభినందనలు వెల్ళువెత్తుతున్నాయి. గురువారం టీ.జీ.వో.స అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్న మనేని జగన్ మోహన్ రావు అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా టిజివో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూష్పగుచ్ఛాన్ని అందిస్తూ అంభినందించినారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ కఠోర కృషితో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం కష్టతరం కాదని దానికి సాయి అశ్రిత్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు అంజద్ అలీ, కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, సంపత్ కుమార్, సంజీవరెడ్డి, గెజిటెడ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హసన్, సురేఫ్ కుమార్, మాధవరెడ్డి, రాజేష్ కుమార్, తదితర సంఘ ఉద్యోగులు ఉన్నారు.

## బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం
### రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి

**మామునూర్ ప్రభాతవార్త మే 25:**
సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉర్సు గుట్ట ఆర్ఎస్ భవన్ కార్యాలయంలో మాలోతు సాగర్ ఆధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియూ రాష్ట్ర నాయకురాలు కాసు ముధవి హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో తొమ్మిదేళ్లుగా సరళీకృత ఆర్థిక విధానాలు వ్యవహరించడం వలన సంఘటిత అసంఘటిత రంగంలో ఉద్యోగులు కార్మికుల జాతీయ సమ్మెలు రాష్ట్ర వ్యాప్త పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ఓటమి తప్పదని భయంతో కార్మిక వర్గ ఐక్మతను పక్కదారి పట్టించేందుకు బిజెపి ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి అన్నారు. మతాన్ని రాజకీయ స్వార్థంకోసం దుర్వినియోగం చేస్గూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలు ఎండగడుతూ సిఐటియు జాతీయ కమిటీ మతోన్మాద వ్యతిరేక క్యాంపెనుకు పిలుపునిచ్చింది. జిల్లాలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా చేయాలన్నారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటుకరించడం నేషనల్ మానిటేషన్ కార్పొరేట్ శక్తుల ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్మడం ఎల్ఐపి బ్యాంకింగ్ రంగం ఆర్థిక సంస్థలను బలహీన పరచడం రైల్వేలు పోర్టులు బొగ్గు గనులు టెలికాం విద్యుత్తు నేషనల్ హైవేలు పెట్రోలియం కంపెనీలు భూములు స్టీల్ ప్లాంట్లు ప్రభుత్వ రంగ గోదాములు కీలక రంగాలు అన్నిటిని కూడా ఆస్తులను తాకట్టు పెట్టి ప్రభుత్వానికి ఆదాయం లేకుండా నిరుద్యోగం పెంచే విదంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. బిజెపి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు అనుసరిస్తుది పెద్ద ఎత్తున కార్మిక ఐక్యంగా ఉండి ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఆఫీస్ బేరర్ అక్కనపల్లి యాదగిరి రాధిక మీరు షాజియా గున్నాల ప్రభాకర్ ఓదెలు దివ్య కిరణ్ మహబూబ్ సదానందం రమేష్ రవీందరు తదితరులు పాల్గొన్నారు.

